సాక్షి 24|7

సిద్దిపేట

బుధవారం 23-8-2017




వర్షపాతం (మిల్లీమీటర్లలో)..

నెల	సాధారణ	నమోదు	తేడా
జూన్	105.8	248.3	+134.7
జూలై	213	149.7	- 29.7
ఆగస్టు	137.8	83.6	- 39.4

మట్టి గణపతిం భజే!



- మధ్యపేజీల్లో



మద్దూరు మండలం లద్నూర్‌కు చెందిన మల్లారపు రాజు ఎల్లమ్మ చెరువును నమ్ముకుని నాలుగెకరాల్లో నారు పోశాడు. గట్టి వర్షం పడితే గట్టెక్కిపోయినట్టేనని ఆశపడ్డాడు. కానీ, అదను దాటిపోతున్నా వాన జాడలేదు. నారు ముదిరిపోయింది. ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో చెరువులోకి 10 శాతం నీరు కూడా చేరలేదు. ఖరీఫ్ చూస్తే రెండు నెలలు గడిచిపోయింది. ఇక నాట్లెప్పుడు వేయాలి?.. పంట ఎప్పుడు పండాలి?.. రాజు దిక్కుతోచక దిక్కులు చూస్తున్నాడు.

కొండపాక: చుక్కనీరు లేని కోనాయిపల్లి చెరువు



గుండె చెరువే!

దిక్కుతోచని రైతు..

- జాడలేని చినుకు.. చుక్క లేని చెరువు
- జూలై, ఆగస్టులలో లోటు వర్షపాతం నమోదు
- 2,811 చెరువుల్లో 25 శాతం కన్నా తక్కువ నీరు
- ఇప్పటికీ పుంజుకోని వరి నాట్లు
- ఆవిరవుతున్న రైతుల ఆశలు

సాక్షి, సిద్దిపేట:

జిల్లా రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. పూర్తిగా వర్షాధార సాగు కావడంతో అంతా ఆశగా ఆకాశం వైపు చూస్తున్నారు. ఇటీవల వర్షాలు పడినా.. ఆశించిన స్థాయిలో చెరువులు, ఇతర సాగునీటి వనరులు నిండలేదు. జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు కలిపి 3,256 వరకు సాగు నీటి వనరులు ఉన్నాయి. జూన్‌లో సాధారణ వర్షపాతం 105.8 మిల్లీమీటర్లు కాగా, 248.3 మిల్లీమీటర్లు నమోదైంది. అంటే సాధారణానికి మించి జూన్‌లో 134.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జూలైలో సాధారణ వర్షపాతం 213 మిల్లీమీటర్లు కాగా, 149.7 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. అంటే, 29.7 మిల్లీమీటర్ల మేర లోటు వర్షపాతం నమోదైంది. ఇక, ఆగస్టులో సాధారణ వర్షపాతం 137.8 మిల్లీమీటర్లు. ఇప్పటి వరకు 83.6 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. అంటే ఈ నెలలో సాధారణ వర్షపాతం కంటే 39.4 మిల్లీమీటర్లు తక్కువ వర్షపాతం నమోదైంది. జిల్లాలో 2,811 చెరువుల్లో

- మిగతా 2లో

చోరీ విలాస్



బ్యాంక్‌ను పరిశీలిస్తున్న సీపీ సైదులు

దొంగల కలకలం..

- లక్ష్మీవిలాస్ బ్యాంకుకు కన్నం
- పక్కా ప్లాన్‌తో చోరీకి యత్నం
- సీసీ కెమెరాలు, సైరన్ ధ్వంసం
- ఆనవాళ్లు దొరక్కుండా జాగ్రత్తలు
- రూ.97 వేల చిల్లర నాణేలు అపహరణ
- అనుభవం ఉన్న దొంగల పనేనంటున్న పోలీసులు

సిద్దిపేటఅర్బన్:

పొన్నాల శివారులోని లక్ష్మీవిలాస్ బ్యాంక్‌లో దొంగలు పడిన ఘటన కలకలం రేపింది. చోరీ జరిగిన తీరును బట్టి ఇది బ్యాంకు చోరీల్లో అనుభవం ఉన్న దొంగల పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటాక 2.30 సమయంలో దుండగులు బ్యాంకు భవనం వెనుక వైపు రంధ్రం చేశారు. మనిషి పట్టేంత మాత్రమే కన్నం పెట్టి

- మిగతా 2లో

ప్రశాంతంగా పండుగ

ఇన్‌చార్జి కమిషనర్ పిలుపు



16లో

కొడుకుపై బెంగ..

ఆగిన తండ్రి గుండె



కొడుకు రోడ్డు ప్రమాదంలో గాయపడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. అందివచ్చిన కొడుకు అందకుండా పోతాడనే భయంతో ఆ తండ్రి బెంగపెట్టుకున్నాడు. ఆ దిగులుతోనే ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యాడు. ఒక పక్క ఆస్పత్రి బెడ్‌పై కొడుకు.. మరోపక్క విగతజీవిగా మారిన తండ్రి.. ఈ ఘటనతో మాచాపూర్‌లో విషాదఛాయలు అలముకున్నాయి.

– చిన్నకోడూరు(సిద్దిపేట)

3లో

నిధుల వాన



సిద్దిపేటకు మూడో విడత 'అమృత్' నిధులు విడుదలయ్యాయి. రూ.122 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు ముమ్మరంగా సాగనున్నాయి. మరోపక్క కోమటిచెరువు సుందరీకరణలో భాగంగా రూ.1.62 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో పార్కు పనులు చేపడతారు.– సిద్దిపేటజోన్

2లో

వడివడిగా 'అమృత్' పనులు



- భూగర్భ డ్రైనేజీ పనులకు ఊతం
- తుది దశ పనులకు రూ.122 కోట్లు

సిద్దిపేటజోన్: స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ సిద్దిపేటకు ప్రభుత్వం నిధుల పంపిణీలో పెద్దపీట వేసింది. హైదరాబాద్, వరంగల్ నగరాల తర్వాత తెలంగాణలో అత్యధికంగా 'అమృత్' నిధులు మంజూరైన పట్టణంగా సిద్దిపేట నిలుస్తోంది. కావడం విశేషం. ఈ పథకం కింద పట్టణంలో తుది దశ పనులకు రూ. 122 కోట్లకు పరిపాలన మంజూరు చేస్తూ మంగళవారం పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులు చుకుగ్గా సాగనున్నాయి. ఇప్పటికే రెండు విడతల్లో నిధులు మంజూరు కాగా, ఇవి తుది విడత నిధులు. ఈ నిధులతో పట్టణంలో 80 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయనున్నారు. అలాగే, ఎర్ర చెరువు, చింతల చెరువు, నర్సాపూర్ చెరువు వద్ద వరద నీటి కాల్వల పనులు, మురికి నీటి శుద్ధీకరణ ప్లాంట్‌లను అత్యాధునికంగా నిర్మించనున్నారు. మరోవైపు పట్టణ సుందరీకరణలో భాగంగా కోమటి చెరువు రూ.1.62 కోట్లతో పార్క్ నిర్మాణానికి మున్సిపల్ శాఖ నిధులను మంజూరు చేసింది.

భూగర్భ డ్రైనేజీ కల తీరుతుంది



సిద్దిపేట పట్టణం అమృత్ పథకం కింద చేపడుతున్న పనులతో మరింత అభివృద్ధి సాధిస్తుంది. అమృత్ పథకంతో పాటు సీఎం ఇచ్చిన రూ.100 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణ రూపురేఖలు మారనున్నాయి. తాజాగా రూ.122 కోట్లకు మంజూరు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో పనులు వేగవంతం కానున్నాయి. సిద్దిపేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటైతే నగరాల సరసన నిలుస్తుంది. ఈ పనుల రూపేణా కొన్ని ఇబ్బందులు కలగొచ్చు. ప్రజలు సహకరించాలి. ఈ పనులు పూర్తయితే పట్టణానికి శాశ్వత ప్రయోజనం కలుగుతుంది.

– హరీశ్‌రావు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

సిద్దిపేటరూరల్: పుల్లూర్ గ్రామ చౌరస్తా వద్ద విద్యార్థులు బస్సుల కోసం మంగళవారం రాస్తారోకో చేపట్టారు. గ్రామం నుంచి చౌరస్తా వద్ద నుంచి నిత్యం సిద్దిపేటలోని కళాశాలలు, పాఠశాలలకు వెళ్తున్నామన్నారు. ఏ రోజూ చౌరస్తా వద్ద బస్సులు ఆపడం లేదన్నారు. దీంతో పాఠశాల, కళాశాలలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు వాపోయారు. విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య తీరడం లేదన్నారు. అధికారులు స్పందించి సమయానుగుణంగా బస్సులు నడిపి, పుల్లూర్ చౌరస్తా వద్ద బస్సులు ఆపాలని కోరారు. రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులకు నచ్చజెప్పారు.

గుండె చెరువే!

జిల్లాలో డివిజన్ల వారీగా చెరువుల్లో నీటి సామర్థ్యం (శాతంలో)

డివిజన్	చెరువులు	0–25	25–50	50–75	75–100
సిద్దిపేట	748	636	101	10	1
దుబ్బాక	1,069	950	119	0	0
గజ్వేల్	914	914	0	0	0
హుస్నాబాద్	359	231	128	0	0
జనగామ	166	80	81	2	3
మొత్తం	3,256	2,811	429	12	4

▶మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు 25 శాతం నీరు కూడా చేరలేదు. 50 శాతం నీరు చేరిన చెరువులు 429 ఉండగా, 50 నుంచి 75 శాతం నీరు చేరినవి 12, 75 నుంచి 100 శాతం నీరు చేరిన చెరువులు నాలుగే ఉండటం గమనార్హం.

చి'వరి'కి నిరాశే..

అదనుగా అనుగుణంగా వర్షాలు కురువకపోవడంతో ఈ ఏడాది వరి సాగు నిరాశ పరిచేలా ఉంది. జిల్లాలో 1,13,237 ఎకరాలకు పూర్తిగా చెరువులే ఆధారం. మొత్తం విస్తీర్ణంలో ఇప్పటికే రికార్డు స్థాయిలో పత్తి, మొక్కజొన్న, ఇతర పునాస పంటలు సాగయ్యాయి. వరి ఇప్పటి వరకు 42 వేల ఎకరాల్లోనే సాగులోకి వచ్చింది. ఇది పూర్తిగా వర్షాధార పంట కావడంతో ఇప్పటికీ రైతులు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఈ ఖరీఫ్‌లో వరి 79 వేల ఎకరాల్లో సాగవుతుందని అంచనా. అయితే, ప్రస్తుత పరిస్థితులు అందుకు అనుకూలంగా ఉన్నట్టు కనిపించడం లేదు. ఇంకా రైతులు వరి సాగు కోసం బురద దున్నడం, నార్లు పోసి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యే పనుల్లో ఉన్నారు. చాలాచోట్ల నారు ముదిరిపోతోంది. దీంతో వరి నాట్లు వేస్తే ఆశించిన స్థాయిలో పంట రాదని రైతులు అంటున్నారు. ఇప్పటి వరకు వేసిన వరిని బతికించుకునేందుకు ఆకాశం వైపు చూస్తున్నారు.

చోరీ విలాస్



లక్ష్మీవిలాస్ బ్యాంక్

▶మొదటిపేజీ తరువాయి

ఒక్కొక్కరుగా లోనికి చొరబడ్డారు. లోపలకు వెళ్లీ వెళ్లడంతోనే సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. కంప్యూటర్లను సైతం ఛిన్నాభిన్నం చేశారు. లాకర్‌ను తెరిచే క్రమంలో సైరన్ మోగకుండా ఉండేందుకు దాన్ని సైతం పగులగొట్టారు. అయితే, ఈ శబ్దాలకు పక్కనే ఫర్నిచర్ దుకాణంలో నిద్రిస్తున్న వ్యక్తి లేచాడు. బ్యాంకులో నుంచి శబ్దాలు రావడంతో అనుమానించి పోలీసులకు తెలిపాడు. అంతలో దొంగలు.. లాకర్లు తెరుచుకోకపోవడంతో పక్కనే ఉన్న బీరువాను తెరిచారు. అందులో పది రూపాయల నాణేలు గుట్టలుగా ఉన్నాయి. దాదాపు 9,700 నాణేలను (విలువ రూ.97 వేలు) మూటగట్టుకుని పారిపోయారు.



ధ్వంసమైన కంప్యూటర్లు

ఒక్క ఆధారమూ దొరక్కుండా..

ఫర్నిచర్ షాపులోని వ్యక్తి అందించిన సమాచారంతో సిద్దిపేట రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో కలిసి బ్యాంకు వద్దకు వెళ్లారు. దుండగుల కోసం చుట్టుపక్కల గాలించారు. రూరల్ సీఐ సైదులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. క్లూస్ టీం బృందాలను రప్పించి ఆధారాలను సేకరించారు. ఘటన జరిగిన తీరును బట్టి బ్యాంకుల్లో చోరీ చేసే అనుభవం ఉన్న దొంగలే అయి ఉంటారని అనుమానిస్తున్నారు. దొంగతనం చేసే క్రమంలో ఏ ఒక్క ఆధారం దొరక్కుండా దొంగలు యత్నించారు. బ్యాంక్ వెనుక మనిషి పట్టేంత రంధ్రాన్ని చేశారు. తమ ఆధారాలు లభించకుండా సీసీ కెమెరాలతో పాటు వాటికి అనుసంధానమై ఉన్న కంప్యూటర్లను ధ్వంసం చేశారు. ఘటనపై లక్ష్మీవిలాస్ బ్యాంక్ మేనేజర్ దీపక్ ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

డ్వాక్రా రుణాలు సకాలంలో చెల్లించాలి

శ్రీనిధి సిద్దిపేట జిల్లా మేనేజర్ మారుతి

కొమురవెల్లి(సిద్దిపేట): శ్రీనిధిలో లోన్లు తీసుకున్న డ్వాక్రా మహిళలు సకాలంలో రుణాలు చెల్లించాలని శ్రీనిధి సిద్దిపేట జిల్లా మేనేజర్ మారుతి సూచించారు. మంగళవారం కొమురవెల్లి మండలంలోని పోసానిపల్లి, కిష్టంపేట, గురువన్నపేట గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రూ.1,77,000 రికవరీ చేశారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ.. జిల్లాకు సంబంధించి శ్రీనిధి రుణాలు ఎక్కువగా కొమురవెల్లి మండలంలో పెండింగ్ ఉన్నాయన్నారు. కొమురవెల్లి మండలంలో ఇప్పటి వరకు సుమారు రూ.7 లక్షల వరకు(ఎంపీఏ) పెండింగ్‌లో ఉన్నాయని, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రికవరీ చేస్తున్నామన్నారు. మహిళలకు రూ.25 వేల నుంచి లక్ష వరకు రుణాలు ఇస్తున్నామని, వీటిని సకాలంలో చెల్లించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ మేనేజర్ మదార్, హుస్నాబాద్ ఏరియా మేనేజర్ అశోక్, ఏపీఎం నర్సింహులు, సీసీలు పద్మ, నర్సయ్య, రాజు పాల్గొన్నారు.

మెరుగైన సేవలకు ఈ లెర్నింగ్ దోహదం

సిద్దిపేటటౌన్: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వ్యక్తిగతంగా, వృత్తిగతంగా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ లెర్నింగ్ కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగులకు, అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి డీఆర్ఓ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగులలో సాంకేతిక నైపుణ్యాలను పెంచడం ద్వారా ప్రజలకు నాణ్యమైన, సత్వర, మెరుగైన సేవలు అందుతాయనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ శిక్షణ పాలసీ 2012 రూపొందించిందన్నారు. ఉద్యోగులకు శిక్షణ తప్పనిసరని, శిక్షణ ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఓంప్రకాశ్ మాట్లాడుతూ రోజూ 100 మంది ఉద్యోగులకు, అధికారులకు లెర్నింగ్ మోడిఫైడ్ మాడ్యూల్‌పై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు అధికారులంతా హాజరు కావాలని సూచించారు.

'వాల్టా'కు తూట్లు

- జోరుగా అక్రమ కలప రవాణా
- పట్టించుకోని అధికారులు

కొండపాక(గజ్వేల్):

అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల అండదండలతో పలువురు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. దీంతో అక్రమ కలప వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. వాల్టా చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే అక్రమార్కుల మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారంటూ బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓ పక్క ప్రభుత్వం హరితహారం పేరుతో చెట్లను పెంచే పథకాన్ని అమలు చేస్తుంటే ఇక్కడ మాత్రం చెట్లను నరుకుతూ అక్రమ రవాణా చేస్తున్నారు.


కలపను తరలించేందుకు పొదల మాటున ఉంచిన ట్రాక్టర్


ట్రాక్టర్‌లో అక్రమంగ తరలిస్తున్న కలప

రోజుకు 15 ట్రాక్టర్లు..

కొండపాక మండలంలో దుద్దెడ, బందారం, అంకిరెడ్డిపల్లి, జప్తినాచారం, మర్పడ్గ, సిర్సనగండ్ల, గిరాయిపల్లి, మేదినీపూర్, మంగోల్, మాత్‌పల్లి, లకుడారం గ్రామాలతో పాటు పక్కనే ఉన్న తొగుట మండలంలోని పెద్దమాసాన్‌పల్లి, తుక్కాపూర్, వేములగట్టు, పల్లెపహాడ్, బ్రాహ్మణ బంజేరుపల్లి గ్రామాల్లోనుంచి రోజుకు సుమారు 10 నుంచి 15 ట్రాక్టర్లలో కలప అక్రమ రవాణా జరుగుతోంది. ఈ కలప దుద్దెడ, కుకునూరుపల్లి, తిమ్మారెడ్డిపల్లి, మర్పడ్గ గ్రామాల్లో ఉన్న కట్టెకోత మిషన్లకు (టింబర్ డిపోల) తరలిపోతుంది.

దుద్దెడ కేంద్రంగానే..

మండలంలోని కుకునూరుపల్లి, మర్పడ్గ, తిమ్మారెడ్డిపల్లి, దుద్దెడ గ్రామాల్లో కట్టె కోత మిషన్లున్నాయి. కరీంనగర్ నుంచి సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌కు వేళ్లేందుకు మధ్యలో రాజీవ్ రహదారిపై ఉన్న దుద్దెడ అక్రమ కలప రవాణాకు కేంద్రబింధువుగా మారింది. దీంతో దుద్దెడ లోనే సుమారు 10 వరకు కట్టె కోత మిషన్లు పని చేస్తున్నాయి . ఇక్కడి నుంచి హైద్రాబాద్, రామగండం, మంచిర్యాల తదితర పట్టణాలకు కలప వ్యాపారం జరుగుతుంటోంది. వర్షాలు కురిసేందుకు మూలాధారమైప ఏళ్ళ కిందటి చెట్లు అక్రమార్కుల పాలు కాకుండా చూడాలంటూ ప్రజలు కోరుతున్నారు.

మధ్య వర్తులతోనే..

కలపను రవాణా చేసుకునేందుకు టింబరు డిపో యజమానులు ఆయా గ్రామాల్లో మధ్యవర్తులకు పదో పరకో ఇచ్చుకుంటూ వ్యాపారాన్ని మరింతగా పెంచుకుంటున్నారు. దీంతో మధ్య వర్తులు పొద్దున లేస్తే సరి రైతుల వద్దకు వెళ్లి అవసరమైతే మత్తులోకి దించుతూ వృక్షాలను బేరం మాడుతున్నారు. వర్షాబావం నేపథ్యంలో పెట్టిన పెట్టుబడులు రాక పొలాల గట్లపై పట్టా భూముల్లో ఏళ్ల కిందటి నుంచి పెంచుకుంటూ వస్తున్న చింత, మామిడి, కానుగ, తుమ్మ, వేప, అల్లనేరడి లాంటి మరి కొన్ని వృక్షాలను అమ్ముకుంటున్నారు. దీంతో పాటు అటవీ ప్రాంతాల్లో, రోడ్ల వెంబడి పెరిగిన మహా వృక్షాలను సైతం వదలకుండా నేల కూలుస్తున్నారు.

నిబంధనులు గాలికి

అటవీ ప్రాంతంలో ఉన్న చెట్లను కూల్చాలంటే అటవీ శాఖ, ప్రభుత్వ స్థలాల్లో చెట్లను నరికేందుకు రెవెన్యూ శాఖల అధికారుల నుంచి అనుమతి తీసుకోవల్సి ఉంటుంది. కానీ ఇవేమి చేయకుండా రోజుకు పదుల సంఖ్యలో అక్రమంగా కలప ట్రాక్టర్లలో రవాణా జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

చర్యలు తప్పవు..

అటవీ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఉన్న సిబ్బందితో ప్రభుత్వం చేపట్టిన హరితహారం పథకంలో మొక్కలు నాటించడానికే సరిపోతున్నారు. అక్రమ కలప రవాణా జరుగకుండా చర్యలు చేపడాతాం. అక్రమంగా కలపను తరలిస్తే చర్యలు తప్పవు.

– శ్రీధర్‌రావు, జిల్లా ఫారెస్టు అధికారి

గుండె పగిలింది

- క్షతగాత్రుడిగా మారిన కొడుకు
- మనోవేదనతో తండ్రి మరణం


ఆర్థికసాయాన్ని అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్(ఫైల్)

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని మాచాపూర్‌లో మంగళవారం విషాద చాయలు అలుముకున్నాయి. ఇటీవల గ్రామానికి చెందిన జెర్రిపోతుల అజయ్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ క్రమంలో అజయ్ తండ్రి ప్రకాశ్(45) కొడుకుపై ఉన్న బెంగతో గుండెపోటుతో మృతి చెందడం ఆ ఇంట తీరని దుఖాన్ని మిగిల్చింది. జెర్రిపోతుల అజయ్(16) ఇబ్రహీంనగర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 17న పాఠశాలకు గ్రామానికి చెందిన మరో పది మందితో అజయ్ ఆటోలో వెళ్తున్నాడు. ఆ సమయంలో ఆటో బోల్తాపడి అజయ్‌కు తీవ్ర గాయాలు కావడంతో గాంధీకి తరలించిన విషయం తెలిసిందే. కాగా అజయ్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో తండ్రి ప్రకాశ్ కొడుకు ఆరోగ్యంపై బెంగపెట్టుకున్నాడు. సోమవారం ప్రకాష్‌కు గుండె పోటు రావడంతో గాంధీ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. చికిత్సలు అందించే క్రమంలో ప్రకాశ్ మృతి చెందాడు. ప్రకాష్ మృతదేహాన్ని మంగళవారం స్వగ్రామానికి తీసుకురావడంతో గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయ. ప్రకాశ్‌కు భార్య బాబాయి, ముగ్గురు కుమారులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

అజయ్ తండ్రి ప్రకాశ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి హరీశ్ రావు రూ. 5 వేలు ఆర్థికసాయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కుంట వెంకట్‌రెడ్డి ద్వారా అందజేశారు. అలాగే అజయ్ చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ. 4 వేలు సాయంగా అందజేశారు. సర్పంచ్ ఏలేటి అరుణ, ఎంపీటీసీ సుంచు జమునతో పాటు నాయకులు రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

కోర్టుకు వెళ్లి వస్తానని చెప్పిన వ్యక్తి అదృశ్యం

పటాన్‌చెరు టౌన్: కోర్టుకు వెళ్లి వస్తానని చెప్పిన వ్యక్తి ఆదృశ్యమైన ఘటన అమీన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ లాలు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం అమీన్‌పుర్ మండలం బీరంగూడ క్రిష్ణదేవనగర్ కాలనీకి చెందిన జోగిందర్‌పాల్ సింగ్ ఓ ప్రైవేట్ పరిశ్రమలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 18వ తేదీన ఎల్‌బీనగర్ కోర్టుకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన జోగిందర్ రాత్రి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద వెతికినా ఎలాంటి సమాచారం తెలియకపోవడంతో మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


జోగీందర్ పాల్

ఉరి వేసుకుని గృహిణి ఆత్మహత్య

జిన్నారం(పటాన్‌చెరు): తరచు భర్త మద్యం సేవిస్తున్నాడని మనస్థాపానికి గురైన ఓ గృహిణి ఫ్యాన్‌కు ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొల్లారంలో జరిగింది. బొల్లారం ఎస్‌ఐ సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకులం జిల్లా టెక్కిలి మండలం పెద్దశేరి వీధి గ్రామానికి చెందిన పందిరి రవితో అదే గ్రామానికి చెందిన పందిరి తులసి(26)తో గత ఏడున్నరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. మూడేళ్ల క్రితం బొల్లారం గ్రామానికి వలసవచ్చిన రవి పెయింటర్‌గా పని చేస్తున్నారు. రోజూ రవి మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో భార్య తులసితో రోజూ గొడవ జరుగుతుండేది. ఈ నెల 20న ఎక్కువగా మద్యం తాగిన రవి భార్యతో గొడవపడ్డాడు. మనస్తాపం చెందిన తులసి ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.స్థానికుల సమాచారంతో పోలీసులు తులసి బంధువులు శ్రీకాళం నుంచి వచ్చే వరకు మృతదేహాన్ని పటాన్‌చెరులోని ప్రభుత్వాసుపత్రిలో ఉంచారు. మంగళవారం మృతురాలి తల్లి అమ్మన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నామని ఎస్‌ఐ సాయిరాం తెలిపారు. పోస్టుమార్టం అనంతరం తల్లిదండ్రులకు మృతదేహాన్ని అప్పగించారు

పరిహారం చెల్లించలేదని వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి రూరల్/క్రైం/టౌన్: ప్రభుత్వం అసైన్డ్ భూమిని తీసుకొని పరిహారం చెల్లించలేదని మనస్తాపంతో సంగారెడ్డిలోని రాంనగర్‌కు చెందిన వెంకటచలపతి రావు(40) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్‌ఐ శివలింగం కేసు నమోదు చేసుకున్నారు. చలపతిరావు తండ్రి రాజ్‌గోపాల్‌రావుతో పాటు మరో 26 మందికి 1972లో ప్రభుత్వం 40 ఎకరాల 7 గుంటల అసైన్డ్ భూమిని కేటాయించింది. అప్పటి నుంచి సాగు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో 2008లో ఆ భూమిని అప్పటి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంది. అప్పటికే తమకు కేటాయించిన ఐదు ఎకరాల భూమిలో రాజగోపాల్‌రావు ఓ గదిని నిర్మించారు. అయితే రాజగోపాల్‌రావుకు ముగ్గురు కుమారులు ఉన్నారు.వారిలో రఘురావు, నాగేష్‌రావు, వెంకటచలపతి రావు ఉన్నారు. అసైన్డ్ భూమిని తిరిగి ప్రభుత్వం తీసుకోవడంతో ఆందోళన చెందిన రఘురావు గత ఏడేళ్ల క్రితం మృతి చెందాడు. ప్రభుత్వం తీసుకున్న అసైన్డ్ భూమిలో స్త్రీ శక్తి జిల్లా కార్యాలయం నిర్మాణం కోసం మంత్రి హరీశ్ రావు 2014 డిసెంబర్‌లో శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి వెంకటచలపతి రావు తన తల్లి శారదతో కలిసి తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ భూమిని ఇప్పించాలని వేడుకుంటూ తిరిగారు. వారం క్రితం స్త్రీ శక్తి భవనం కోసం కేటాయించిన భూమిని రద్దు చేస్తూ అదే స్థలంలోనే జిల్లా పంచాయతీ రిసెర్చ్ సెంటర్‌కు కేటాయించారు. మండల రెవెన్యూ అధికారులు ఐదు రోజుల క్రితం సర్వే నిర్వహించారు. సర్వే విషయాన్ని తెలుసుకున్న ఆయన భూమి తనకు దక్కదన్న ఆందోళనతో ప్రజావాణిలో కలెక్టరేట్‌లో కుటుంబ సభ్యులతో కలిసి తమ సమస్యను కలెక్టర్ మాణిక్క రాజ్ కణ్ణన్‌కు విన్నవించారు.

పురుగుల మందు తాగి కలెక్టరేట్‌కు...

ఎనిమిదేళ్లుగా భూమి కోసం తిరుగుతున్నప్పటికీ అధికారులెవరూ స్పందించడం లేదని అందుకే తాను చనిపోయేందుకు పురుగుల మందు తాగి వచ్చానని సోమవారం కలెక్టరేట్‌లో అధికారులకు, కుటుంబ సభ్యులకు తెలిపాడు. భూమి కోసం కార్యాలయాల చుట్టు తిరిగి తిరిగి అలసిపోయానని ఇక బతుకడం నావల్ల కాదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఈ విషయాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. నిజంగానే పురుగుల మందు తాగి ఉండటంతో కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోనే నోటి నుంచి నురుగులు వస్తుండటంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ రాత్రి చలపతిరావు మృతిచెందాడు.


మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

న్యాయం చేయాలి

వెంకటచలపతిరావు మృతి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. డీఎస్పీ తిరుపతన్న, ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకున్నారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి రూ. 5 కోట్లు లేదా ఐదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్డీఓ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు మూడు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేస్తామని, ఇది వరకే ఈ అంశం ఆర్డీఓ కోర్టు పరిధిలో ఉన్నందున మృతుడి కుటుంబం వైపు న్యాయం ఉంటే న్యాయసాయం అందించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామని హామీ ఇచ్చారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

సిద్దిపేట వాతావరణం

గరిష్టం కనిష్టం
24.6°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

W


SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్
ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక్:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్యా
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి .

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం –230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ సాధారణం కంటే ఎక్కువగా ఉంది. ఆలయ ముఖ మండపం నుంచి అర్థ మండపం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిత్య పూజలు:

ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామి వారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), 4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం, రాత్రి 7:30 స్వామి వారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామి వారి నిత్యకల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).

ఆలయంలో బుధవారం గదుల సమాచారం:

రూ.300 గదులు 69 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి, ఫోన్:95537 83488.





Padi-Panta

మెలకువలతో మేలైన ‘శ్రీవరి’

హవేళిఘణాపూర్ మండల వ్యవసాయాధికారిణి నాగమాధురి

హవేళిఘణాపూర్(మెదక్):

శ్రీవరి సాగులో లేత నారును ఎడంగా నాటడంతో వేళ్లు బాగా పెరుగుతాయని హవేళిఘణాపూర్ మండల వ్యవసాయాధికారిణి నాగమాధురి తెలిపారు. వరిచేలో నీటి నిల్వ ఉండకుండా.. తడిగా మాత్రం ఉండేచ్చు చూసుకొని, రోటావేటర్‌తో కలుపు తీయడం, నేలను కలియబెట్టడంతో భూమికి బాగా గాలి అందడంతో పాటు సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయన్నారు. ఫలితంగా నేలకు పోషకాలు అంది.. పైరు ఆరోగ్యంగా పెరుగుతుందని ఆమె చెప్పారు. తద్వార తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని, శ్రీవరి సాగులో ఇలాంటి యాజమాన్య పద్ధతులు పాటించాలని నాగమాధురి తెలిపారు.

నారుమడి యాజమాన్యం:

వరినారును 8 నుంచి 12 రోజుల దశలో నాటాలి. రెండు కిలోల విత్తనాన్ని సెంటు భూమిలో చల్లి.. నారు పెంచితే ఎకరాకు సరిపోతుంది. భూమిని మెత్తగా దున్ని, దమ్ము చేసి, ఎత్తుగా తయారు చేయడంతో పాటు చుట్టూ కాల్వ తీయాలి. తడి మట్టి జారిపోకుండా నారుమడి చుట్టూ చెక్కతో లేక బొంగులతో ఊతం ఏర్పాటు చేయాలి. నారుమడి తయారైన తర్వాత చివికిన మెత్తటి పశువుల ఎరువును పొరలా చల్లి, దాని మీద నారుమడిని 24 గంటల పాటు నానబెట్టి, ఆపై మొలకెత్తిన విత్తనాన్ని పలుచగా చల్లాలి.

ప్రధాన పొలం తయారీ:



ఈ పద్ధతిలో పొలం తడిగా ఉండాలి. నీరు నిల్వ ఉండకూడదు. కాబట్టి, ఎక్కువైన నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలి. పొలాన్ని బాగా చదును చేయాలి. దమ్ము చేసి చదును చేసిన పొలంలో చేతితో లాగే రోలర్ మర్కర్‌తో 25 సెంటిమీటర్ల దూరంలో నిలువుగా, అడ్డంగా గీతలు గీయాలి. నాలుగు గీతలు కలిసిన చోట వరినారు మొక్కలను పైపైన గుచ్చాలి. ఏమాత్రం నీరు నిల్వ ఉన్నా.. బయటకు పోవటానికి వీలుగా ప్రతి రెండు మీటర్లకు ఒక కాల్వ ఏర్పాటు చేయాలి.



నాగమాధురి,
హవేళిఘణాపూర్ మండల వ్యవసాయాధికారిణి

తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. లేతనారు నాటడం
2. దూరదూరంగా నాటడం
3. కలుపు నివారణ
4. నీటి యాజమాన్యం
5. సేంద్రియ ఎరువులు వాడకం

ఈ పద్ధతుల వల్ల ఒక్కో మొక్కకు 50 నుంచి 100కి పైగా పిలకలు వచ్చి.. అన్నీ ఒకేసారి పొట్ట దశకు చేరి పెద్దపెద్ద కంకులు వస్తాయి.

నివారణ చర్యలతో పైరుకు రక్షణ

చేర్యాల(సిద్దిపేట): పైరుకు ఆశించే చీడ పీడలు, తెగుళ్ల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా పైరును రక్షించుకోవచ్చని శాస్త్రవేత్త ఉమారెడ్డి, యూపీఎల్ కంపెనీ రీజియన్ డైరెక్టర్ సమీర్ టండన్ రైతులకు సూచించారు. మంగళవారం స్థానిక కళ్యాణిగార్డెన్‌లో యూపీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్తిపంటలో పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమను యూపీఎల్ వారి ఉలాలతో నివారించవచ్చన్నారు. ఎకరాకు 80 గ్రాములు వాడి మంచి ఫలితం సాధించవచ్చన్నా రు. పొలంలో వచ్చే తెల్లదోమ నివారణకు సైతం ఉలాలను 80 గ్రాములు వాడితే సరిపోతుం దని చెప్పారు. యూపీఎల్ కం పెనీ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రైతులకు నూతన టెక్నాలజీని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో యూపీఎల్ దక్షిణ భారతదేశ విభాగాధిపతి అశోక్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	138	158

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
సిద్దిపేట: 98665 53321
సిద్దిపేట రూరల్: 90109 09073
సిద్దిపేట అర్బన్: 99859 16666
చిన్నకోడూరు: 97054 44264
నంగునూరు: 97053 47326
బెజ్జంకి: 94405 01027
చేర్యాల: 80961 45250
కొమురవెల్లి 95055 07605



చిన్నకోడూరు(సిద్దిపేట): అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల ముందుచూపు కొరవడడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందిగా మారింది. చిన్నకోడూరు మండల పరిధిలోని గోపులాపూర్ ఎదుల్ల వాడలో చేతి పంపు రోడ్డు నిర్మాణంలో కూరుకుపోయింది. నీరు ఉన్నప్పటికీ పట్టుకోవడానికి వీలు లేకపోవడంతో నీటి కోసం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.


మా ఫోన్ నంబర్ : 9866553321

ఎదురుచూపులు

- చెరువుల్లో స్వల్పంగా నీటి నిల్వలు
- గతేడాది వర్షపు నీటితోనే సాగు
- మిషన్ కాకతీయ పనులతో ఊరట

సిద్దిపేట జోన్: వరుణుడి కరుణ కోసం అన్నదాత ఆశగా ఎదురు చూస్తున్నాడు. ఆశించిన స్థాయి వర్షాలు లేక నియోజకవర్గంలోని చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు నామమాత్రంగానే ఉన్నాయి. ఇటీవలి వర్షాలకు కొంత నీరు చేరినా పూర్తిస్థాయిలో సాగుకు సరిపోయే స్థాయిలో లేవు. గతేడాది వర్షపు నీరే ప్రస్తుతం అన్నదాతకు ఆధారంగా మారింది.

మరోవైపు మిషన్ కాకతీయ పనులు రైతులకు ఊరట కలిగిస్తున్నాయి. వర్షం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాలే సాగుకు ఆధారమవుతున్నాయి. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, చిన్నకోడూరు, సిద్దిపేటతో పాటు బెజ్జంకి మండల పరిధిలో సుమారు 750 చెరువులు, కుంటలు ఉండగా వాటి కింద 11 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు నీటి పారుదల శాఖ రికార్డులు చెబుతున్నాయి.



జంగాల చెరువు

- సిద్దిపేట మండలంలోని 372 చెరువుల కింద నాలుగు వేల ఎకరాల పైచిలుకు ఆయకట్టు ఉంది. ఎన్సాన్‌పల్లి పెద్ద చెరువు కింద 420 ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం మిషన్ కాకతీయ పనులు కొనసాగుతుండటంతో చెరువులోకి 25 శాతం నీరు చేరింది. నారాయణరావుపేట చెరువులో ఆశించిన స్థాయిలో నీళ్లు లేవు.
- చిన్నకోడూరు మండల పరిధిలోని 120 చెరువులు, కుంటల కింద సుమారు 3వేల600 ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం పూర్తి స్థాయిలో చెరువుల ఆధునికీకరణ పనులు కొనసాగుతున్నాయి. గతేడాది కురిసిన వర్షపు నీరే ప్రస్తుతం చెరువులు, కుంటల్లో స్వల్పంగా ఉంది. మండలంలోని మందపల్లి వాగుపై ఏడు చెక్‌డ్యామ్‌లు ప్రభుత్వం నిర్మించింది. ఇటీవల కురిసిన కొద్ది పాటి వానలతో వాటిలో స్వల్పంగా నీరు చేరింది.
- నంగునూరు మండలంలో వంద చెరువుల కింద 3వేల800 ఎకరాల ఆయకట్టు ఉంది. రాజగోపాల్‌పేట పెద్ద చెరవు కింద 519 ఎకరాల సాగుకు యోగ్యంగా ఉండగా.. గతేడాది కురిసిన వర్షపు నీరే చెరువులో నిల్వ ఉంది. రాజగోపాల్‌పేట, పాలమాకుల గ్రామాలతో పాటు పరిసర గ్రామాలకు భూగర్భ జలాల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.
- బెజ్జంకి మండలం ముత్తన్నపేట జంగాలచెరువులో ఇటీవల కురిసిన వర్షాలకు నీళ్లు చేరి జలకళ సంతరించుకుంది. ఈ చెరువులో నీరు నిండితే ఆయకట్టు కింద ఉన్న సుమారు 210 ఎకరాల భూముల్లో మంచి పంటలు పండుతాయని రైతులు చెబుతున్నారు. మిషన్‌కాకతీయ పనులతో తవ్విన చెరువులో నీళ్లు చేరాయి. భూగర్భ జలాలు పెరిగి బావులు, బోర్లలో నీరు చేరి రెండు పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు ఆశిస్తున్నారు. ఆయకట్టు భూములలో సుమారు 180ఎకరాల్లో పత్తి, 30 ఎకరాల్లో వరి సాగుచేస్తున్నారు.

చెరువు నిండితే రెండు పంటలు



జంగాల చెరువు నిండితే మా బోర్లు, బావులలో నీళ్లు చేరుతాయి. రెండు పంటలు సాగుచేసుకుంటాం. నాకు ఐదున్నర ఎకరాల భూమి ఉండగా నాలుగెకరాల్లో పత్తి, ఒకటిన్నర ఎకరంలో వరి సాగు చేస్తున్నాం. నీళ్లిస్తే రబీ లోనూ వరి వేస్తాను.

–కుంట రాములు, రైతు, కొత్తపల్లె

జాలుతోనే నీళ్లు



రాజగోపాల్‌పేట చెరువు నిండి అలుగు పారితే వచ్చే జాలుతో పాలమాకుల చెరువు ఆయకట్టుకు నీరందే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో వానలు లేక పంటలు ఎండే దశకు వస్తున్నాయి. వాన దేవుడి కరుణ కోసం ఎదురు చూస్తున్నాం.

–వేల్పుల ఐలయ్య, పాలమాకుల

న్యూస్ బాక్స్

దళిత వాడలపై నిర్లక్ష్యమా?

సమస్యల పరిష్కారానికి కేవీపీఎస్ వినతి



చిన్నకోడూరు(సిద్దిపేట): దళిత వాడల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నకోడూరు ఎంపీడీఓ జాఫర్ ఖాన్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లో మురికి కాల్వలు అధ్వానంగా మారాయని, మురుగు నీరు నిలిచి దోమల బెడద పెరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. దళిత వాడలపై ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ సిబ్బంది కూడా దళిత వాడల్లో పర్యటించడం లేదన్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బాబు, రాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని జక్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు సిద్దిపేట ఎస్‌బీఐ ఏడీబీ సహకారంతో వాటర్ ఫిల్టర్‌ను మంగళవారం అందించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు బ్యాంకు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీ మట్టె బాల్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, హెచ్‌ఎం రాములు, ఎస్‌ఎంసీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

కొత్త భవనం నిర్మించాలని వినతి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మండలం వీరన్నపేటలో ఉన్నత పాఠశాలకు నూతన భవనం నిర్మించాలంటూ సర్పంచ్ వల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్ తదితరులు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందించారు. పాఠశాల పైకప్పు కూలి సోమవారం ఉపాధ్యాయురాలికి గాయమైన సంఘటనను వారు ఎమ్మెల్యేకు వివరించారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా కొత్త భవనం నిర్మించాలని వారు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వెంటనే మంత్రి హరీశ్‌రావు, ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ధర్నా

సిద్దిపేట జోన్: సిద్దిపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీనియర్ నాయకుడు గుండ్ల జనార్దన్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ సిద్దిపేటలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులతో గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు.

ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి



సభ్యత్వం స్వీకరిస్తున్న ఉపాధ్యాయులు

నంగునూరు(సిద్దిపేట): విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ముండ్రాయి, రాజగోపాల్‌పేట, పాలమాకుల, బద్దిపడగ, సిద్దన్నపేట, నంగునూరు, అక్కేనపల్లి, గట్లమల్యాల పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈసందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమగ్ర విద్యా విధానం లేక విద్యార్థులకు ఉచిత విద్య అందడంలేదన్నారు. ఆర్‌ఎంఎస్‌ఏ శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు ఎంఈఓ వెంటనే రవాణ భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రవీందర్, మండలాధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, నాగరాజు, నాగయ్య, కిష్టయ్య, వెంకట్, బాలకిషన్, రాజు, ఉపేందర్, అమిదాబేగం తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఈఓపీఆర్డీని తొలగించాలి



సిద్దిపేటఅర్బన్: మండలంలోని మిట్టపల్లి పంచాయతీ పరిధిలోని హరిహర రెసిడెన్సీలో పంచాయితీ ఇంకా ఎన్నిరోజులకు తేల్చుతారు. ఇదే అంశంపై మంత్రి హరీశ్‌రావు, డీపీఓ స్థాయి అధికారులు చెప్పినా స్పందించరా? హరిహర పంచాయితీ తేలాలంటే ఈఓపీఆర్డీ వేదవతిని విధుల నుంచి తొలగించాలి. ఆమె నిర్లక్ష్యం వల్లే ఎటూ తేలడం లేదు.

–కనకమల్లయ్య, మిట్టపల్లి

హరిత దళాలను ఏర్పాటుచేయాలి

అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రజత్‌కుమార్

సంగారెడ్డిజోన్: అన్ని జిల్లాల్లో హరిత దళాల ఏర్పాటు, జియో కో ఆర్డినేట్స్ వంద శాతం పూర్తి చేయాలనీ అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రజత్‌కుమార్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం సచివాలయం నుంచి అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పి.కె.ఝుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా హరితహారం లక్ష్యాల పురోగతి, హరిత దళాల ఏర్పాటు, జియో కో ఆర్డినేట్స్ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో, హెచ్ఎండీఏ పరిధిలో ఎక్కువ మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంలో ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేసినపుడే జిల్లా లక్ష్యాన్ని విజయవంతంగా సాధించగలుగుతామనీ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు కోటి మొక్కలు నాటడం జరిగిందనీ, 9777 మంది సభ్యులతో 868 దళాల గ్రూపులను ఏర్పాటు చేశామనీ జేసీ వాసం వెంకటేశ్వర్లు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. అదేవిధంగా 35.98 లక్షల జియో కో ఆర్డినేట్ పూర్తి చేసినట్టు జేసీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

రైతులకు మద్దతుగా మేమున్నాం

ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి

న్యాల్‌కల్(జహీరాబాద్): రైతులు పట్టు వదలకుండా ధైర్యంగా ఉండాలని మీకు ఏలాంటి ఇబ్బందులు వచ్చినా మీకంటే ముందు మేముంటామని ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ కార్మిక సంఘం ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు వెంకటేశం రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గంగ్వార్ చౌరస్తా వద్ద నిర్వహించిన నిమ్జ్ భూ నిర్వాసితుల సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం మంచిదే కాని సారవంతమైన భూముల్లో ఏర్పాటు చేయడం వలన రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. నిమ్జ్‌లో భూములు కోల్పోయిన వారికి 2013 చట్టం ప్రకారమే పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ చట్టం ప్రకారం మార్కెట్లో ఉన్న రేటుకు మూడింతలు చెల్లించవలసి ఉండగా ఇక్కడ మాత్రం ఎకరాకు రూ.3 నుంచి 5.50లక్షలు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ఎన్ని జీవోలు తెచ్చినా న్యాయం కోసం కోర్టులకు వెళ్దామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో భయపడకుండా సంతకాలను ఎక్కడా పెట్టవద్దని వారు రైతులకు సూచించారు. నిమ్జ్ సంబంధించి పంచాయతీల అధికారాలను టీఎస్ఐఐసీకి బదలంచాలని అధికారులు చెప్పడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిమ్జ్‌లో భూములు కోల్పోయిన రైతులకు పరిహారంగా భూమినే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో భూ బాధితుల పోరాట కమిటీ అధ్యక్షుడు రాంచెందర్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, విలాస్‌రెడ్డితో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

16 నెలల చార్జీల మొత్తాన్ని అందజేయాలి

సంగారెడ్డి జోన్: జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీలకు రావాల్సిన స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ చార్జీలు గత 16 మాసాలుగా అందడం లేదని జెడ్పీ ఫ్లోర్‌లీడర్లు శ్రీకాంత్‌రెడ్డి,ప్రభాకర్ ఆరోపించారు. మంగళవారం జెడ్పీ సీఈఓ రవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 16 మాసాలుగా రావాల్సిన మొత్తాన్ని ప్రభుత్వం వినియోగించుకొని స్థానిక సంస్థలకు నిధులు రాకుండా ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. దీంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు వాటాను కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.



జెడ్పీ సీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పంచాయతీలకు అధికారాలు బదలాయించాలి



మనోజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అందోల్ కృష్ణ

సంగారెడ్డిజోన్: గ్రామ పంచాయతీలకు అధికారాలను బదలాయించాలనీ కోరుతూ సర్పంచ్‌ల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అందోల్ కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌కు న్యూఢిల్లీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయతీలకు 29 అధికారాలు బదలాయించాలనీ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయనీ, అధికారాల బదలాయింపుకు వెంటనే చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. 13, 14వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, నీటి బకాయిలు, వేతనాల పేరుతో మళ్లిస్తోందనీ ఆరోపించారు. గ్రామం యూనిట్‌గా తీసుకొని నిధులను ఇవ్వాలనీ గ్రామ పంచాయతీలకు రావాల్సిన సీనరేజ్, స్టాంప్‌డ్యూటీ బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

సర్వీసు రూల్స్‌పై ఆందోళన వద్దు

మాజీ ఎమ్మెల్సీ, ఏఐటీఓ చైర్మన్ మోహన్‌రెడ్డి

జోగిపేట(అందోలు): సర్వీసు రూల్స్‌పై ఉపాధ్యాయులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేపోమాపో మనకు అనుకూలంగానే తీర్పు వస్తుందని మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా టీచర్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ బి.మోహన్‌రెడ్డి అన్నారు. కొంత మంది రాష్ట్రపతి గజిట్‌ను సవాలు చేస్తూ కోర్టులో పిటిషన్ వేస్తే కోర్టు కేవలం స్టాటస్‌కో మాత్రమే ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. మంగళవారం జోగిపేటలోని శ్రీరామా ఫంక్షన్ హాలులో జరిగిన అందోలు పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమావేశానికి ఏ.మాణయ్య అధ్యక్షత వహించగా, కృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. 1998వ సంవత్సరంలోనే ఏకీకృత సర్వీసు రూల్స్‌కు సంబంధించి 505, 539 జీఓలను తీసుకువచ్చింది పీఆర్‌టీయూనే అన్నారు. త్వరలో 50వేల మంది ఉపాధ్యాయులతో హైదరాబాద్ లేదా ఏదైనా జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులతో ఏకీకృత సర్వీసు రూల్స్ విజయోత్సవ సభను నిర్వహిస్తామని మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఆ సభలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని సీఎం కేసీఆర్ ద్వారా పరిష్కరించుకుందామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయుల జేఏసీ కీలకపాత్ర పోషించిందన్నారు. పీఆర్‌టీయూ పత్రికా సంపాదకుడు సత్యనారాయణ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించే ఏకైక సంఘం పీఆర్‌టీయూనే అన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి

ఘనంగా సన్మానం


పీఆర్‌టీయూ సభ్యులుగా ఉండి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు రాధాకృష్ణాగౌడ్, సదాశివగౌడ్, గోపాల్, దామోదర్ లను మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, సంపాదకులు సత్యనారాయణ, పీఆర్‌టీయూ అధ్యక్షులు మాణయ్య, కార్యదర్శి నరోత్తం శాలువా,పూలదండలతో సత్కరించారు. సమావేశంలో జిల్లా పీఆర్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింలు, రాజ్‌కుమార్ పాటిల్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుండు లక్ష్మన్, టీ.మధుసూదన్, జిల్లా నాయకులు విశ్వనాథం, సంగాగౌడ్, సుభాష్ రెడ్డి, అందోలు మండల ప్రధాన కార్యదర్శి నరోత్తం, జీ. అనిల్‌కుమార్, సుభాష్, ఎం.శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన



సంగారెడ్డిలో మూసివున్న ఎస్‌బీఐ

సంగారెడ్డిజోన్: ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను విలీనం చేయడాన్ని నిరసిస్తూ జాతీయ స్థాయిలో మంగళవారం ప్రభుత్వ బ్యాంకులను పూర్తిగా మూసివేసి నిరసన వ్యక్తం చేశారు.అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు నిరసనలో భాగస్వాములయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగంలోని బ్యాంకులను విలీనం చేయడాన్ని నిరసిస్తూ ప్రతీ సంస్థ తమ వ్యక్తిగత గుర్తింపును కాపాడుకోవాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడానికి పాలకులు కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా కార్పొరేట్ శక్తులు స్థిరాస్తులను క్రిమినల్ కేసులుగా పరిగణించి వారి నుంచి ఎగ్గొటిన రుణాలను రికవరీ చేసేలా కేంద్రప్రభుత్వం చొరవచూపాలనీ డిమాండ్ చేశారు.



గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!




★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు

మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటిన్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుండగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

❒ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
❒ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
❒ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
❒ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
❒ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
❒ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
❒ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
❒ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాంసాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహుళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్తయింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..

చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీకరణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుండడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

ప్రాజెక్టు : నిజాంసాగర్	ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
సమయం : 1923 -1931	ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
నిర్మాణం : మంజీర నది	డిస్ట్రిబ్యూటరీలు : 84
వ్యయం : రూ. 3.15 కోట్లు	
నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.	
1975లో నిల్వ : 11.89 టీఎంసీలు	
1978లో నిల్వ : 1,405 అ.	

"ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజినీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధికారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజినీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచాలని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎసీంలకు చేరింది.



"నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

పర్యావరణ మిత్రుడు..

ఈ బధిరుడు

మట్టి విగ్రహాల తయారీలో యువకుడు



ఐదేళ్లుగా మెదక్‌లో ప్రతిమల రూపకల్పన రసాయన రంగులతో తయారుచేస్తున్న విగ్రహాల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అటు ప్రభుత్వం.. ఇటు అధికారులు పదేపదే చెబుతున్నా ఎక్కడా ఆచరణలో కనిపించడం లేదు. కానీ, మెదక్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ బధిరుడు ఐదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారుచేస్తూ పర్యావరణ పరిరక్షణలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడు.

మెదక్‌జోన్:

మెదక్ పట్టణానికి చెందిన చింతకింది బాలయ్య, సత్తమ్మ దంపతుల మూడో సంతానం శ్రీకాంత్.. పుట్టకతోనే మూగ, చెవిటి. కష్టం పడి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివాడు. పైచదువులు చదవాలని ఆసక్తి ఉన్నప్పటికీ స్థానికంగా బధిరులకు ప్రత్యేక కళాశాల లేకపోవడంతో చదువుకు స్వస్తి పలికాడు. ఇదిలా ఉండగా, శ్రీకాంత్‌కు చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయటంతో పాటు మట్టితో బొమ్మలను తయారు చేయటం ఇష్టం. అతని అభిరుచిని గుర్తించిన కుటుంబ సభ్యులు మట్టి వినాయక విగ్రహాలను తయారీలో నేర్చుకోవాలని ప్రోత్సహించారు. దీంతో ఐదు సంవత్సరాలుగా స్వయంగా చెరువు నుంచి మట్టి తీసుకొచ్చి.. వివిధ రూపాల్లో వినాయక విగ్రహాలు తయారుచేస్తున్నాడు. పట్టణానికి చెందిన అనేక మంది శ్రీకాంత్ తయారుచేస్తున్న విగ్రహాలు కొనుగోలు చేస్తున్నారు.



శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి(ఫైల్)

మెదక్ మున్సిపల్ కార్యాలయంలో మూడేళ్లుగా శ్రీకాంత్ చేసే మట్టివిగ్రహాన్ని పెట్టి 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు సిబ్బంది. మట్టి విగ్రహాలు తయారు చేసి పర్యావరణాన్ని కాపాడుతున్న శ్రీకాంత్‌ను స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి గత ఏడాది ఘనంగా సన్మానించారు.

అందుబాటు ధరలు

శ్రీకాంత్ తయారు చేసే విగ్రహాలు అందుబాటులో ఉంటున్నాయి. ఒక్కో విగ్రహం కేవలం రూ.300 నుంచి రూ. 500 వరకు ఉంటున్నాయి. ఇదిలా ఉండగా, మెదక్ జిల్లాలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే సంఖ్య ఏటా పెరిగిపోతోంది. జిల్లా వ్యాప్తంగా సుమారు 3 వేల విగ్రహాలు ప్రతిష్ఠిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నారు. ఇందులో ఒక్క మెదక్ జిల్లాకేంద్రంలోనే దాదాపు 1000 విగ్రహాలు ప్రతిష్ఠిస్తున్నారు. అంతేకాకుండా దసరా ఉత్సవాల్లో భాగంగా అనేక దుర్గామాత విగ్రహాలు కొలువుదీరుతున్నారు. ఈక్రమంలో నిమజ్జనాల వల్ల నీటి వనరులు కాలుష్యమవుతున్నాయి. హానికర రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వల్ల నీటిలో ఉండే జీవరాశుల ఉనికి ప్రశ్నార్థకమవుతోంది. ఈ సంవత్సరం జిల్లాలోని అనేక చెరువుల్లో చేపలు మృత్యువాత పడటానికి నీటి కాలుష్యమనే అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే.



మున్సిపల్ ఆఫీస్‌లో శ్రీకాంత్ చేసిన విగ్రహం



శ్రీకాంత్ తయారు చేసిన వినాయక విగ్రహాలు

క్లేరింత..

జై బోలో మట్టి గణపతికి...

రసాయన రంగులు లేవు.. అదనపు హంగులు కనిపించవు.. అయినా, మట్టి వినాయక విగ్రహాలు కొనుగోలు చేసేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. పర్యావరణ పరిరక్షణకు మన వంతుగా పాటుపడదామంటూ పిలుపునిస్తున్నారు.



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌కు దీటుగా 'మట్టి'

హుస్నాబాద్: ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ లాంటి రసాయనాలతో తయారు చేస్తున్న గణపతి విగ్రహాలకు దీటుగా కుమ్మరులు మట్టితో సరికొత్త రూపాల్లో గణేశ్ విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఏటా వినాయక చవితి పండుగకు రెండు నెలల ముందు నుంచే ఆయన మట్టి వినాయక విగ్రహాల తయారీలో నిమగ్నమవుతున్నారు. రెండు, మూడు ఏళ్లుగా మట్టి విగ్రహాలకు ఆదరణ పెరగడంతో కుమ్మరులు మరింత నాణ్యతతో ఆకర్షణీయమైన విగ్రహాలు తయారుచేస్తున్నారు.

నాలుగేళ్లుగా రూపకల్పన

హుస్నాబాద్ పట్టణం శివాజీనగర్‌కు చెందిన రమణాచారి నాలుగేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఆయన ప్రైవేట్ పాఠశాలలో ఆర్ట్ టీచర్‌గా పని చేస్తూ.. కుల వృత్తిని కొనసాగిస్తున్నారు. మూడేళ్ల క్రితం రంపపు పొట్టుతో వినాయక విగ్రహాలు తయారుచేసి అబ్బురపరిచారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న విస్తృత ప్రచారాలకు ఆకర్షితుడై.. మట్టి విగ్రహాలకు ప్రాణం పోస్తున్నారు. తొలిసారి చిన్న సైజ్‌లో మట్టి గణపతులు రూపొందించి.. ప్రస్తుతం ఒక అడుగు నుంచి పది అడుగుల వరకు సరికొత్త రూపాల్లో ప్రతిమలను తయారుచేస్తున్నారు.



మట్టి వినాయకులకు మెరుగులు దిద్దుతున్న రమణ

తయారీ విధానం

అత్యంత భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు భక్తులు ఆరాధించే విగ్రహాలు పటిష్టంగా ఉండేలా రమణ రూపొందిస్తున్నారు. హుస్నాబాద్ పరిసర ప్రాంతాల నుంచి నల్ల, రేగడి మట్టిని ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి ఎండబెట్టి పొడి చేస్తారు. అనంతరం జల్లెడతో ఇసుకను వేరుచేసి.. తర్వాత నీటిలో నానబెట్టి జల్లెడతో మట్టిని వడబోస్తారు. మట్టిని కుప్పగా పోసి.. ఎక్కువ శాతం రంపపు పొట్టు, వరి గడ్డి, కొబ్బరి పీచు కలుపుతారు. ఒక్కో విగ్రహాన్ని ఇద్దరు, ముగ్గురు కలిసి తయారు చేస్తారు. వారం నుంచి 15 రోజుల వరకు ఆరబెట్టి, విగ్రహాలు గట్టిపడిన తర్వాత రంగులు వేసి సిద్ధం చేస్తారు.

విభిన్న రూపాలు

నాగుపాము తలపై గణేశుడు, శివ లింగంపై పూలు చల్లుతున్న వినాయకుడు, మహారాజ రూపం, శంఖు, త్రిశూలం పట్టుకున్న విగ్రహాలు, హంస వాహనంపై లంబోదరుడు, శివపార్వతులతో ఉన్న గణపతితో పాటు హరిత హారం, వాటర్ సేవ్ రూపాలు, బాహుబలి సినిమాలో భుజంపై శివ లింగం ఎత్తుకున్న ఆకృతిలో పలు రూపాలు తయారు చేయడంతో రమణ సిద్ధహస్తుడు.



ప్రభుత్వం ప్రోత్సహించాలి



కులవృత్తి కార్పెంటరింగ్ అయినా.. చిన్నప్పటి నుంచి ఆర్ట్‌పై ఇష్టం ఉండేది. వివిధ రకాల చిత్రాలు వేస్తూనే.. మట్టి వినాయక విగ్రహాలు తయారుచేస్తున్నా. మొదట రంపపు పొట్టుతో తయారు చేశా. చాలా మంది బాగుందని చెప్పారు. అనంతరం వివిధ రూపాల్లో మట్టి విగ్రహాలు తయారుచేస్తున్నా. మేము తయారు చేసే మట్టి విగ్రహాలకు ప్రభుత్వం రాయితీ కల్పించి, ప్రోత్సహించాలి. – రమణ, హుస్నాబాద్

వీరప్పా.. నీ గణపతులే వేరప్ప..!

హోటల్‌లో పనిచేస్తూ విగ్రహాల రూపకల్పన



వీరప్ప తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమ

కల్హేర్(నారాయణఖేడ్): వినాయక చవితి వచ్చిందంటే అవుసుల వీరప్ప.. వారం రోజుల ముందు నుంచే మట్టి గణపతులు తయారు చేయడంలో బిజీగా ఉంటారు. ఆయన తయారుచేసే విగ్రహాలు కొనుగోలు చేసేందుకు భక్తులు క్యూ కడతారు. కల్హేర్‌కు చెందిన వీరప్ప మట్టితో గణపతి ప్రతిమలు రూపొందిస్తూ.. పర్యవరణ పరిరక్షణ కోసం తన వంతుగా పాటుపడుతున్నారు. తల్లిదండ్రులు అవుసుల చంద్రప్ప, రత్నమ్మకు వీరప్ప ఏకైక సంతానం. హోటల్‌లో కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తండ్రి చంద్రప్ప మట్టి గణపతి విగ్రహాలు తయారుచేసేవారు. ఆయన 30 ఏళ్ల క్రితం మరణించడంతో అప్పటి నుంచి వీరప్ప.. విగ్రహాలు తయారుచేస్తున్నారు. పండుగల సమయంలో కూలి పనులు వదిలి.. విగ్రహాలు తయారుచేస్తుంటారు. గ్రామ శివారులోని ద్యావల చెరువు నుంచి నల్లమట్టి తీసుకొచ్చి ప్రతిమలు రూపొందిస్తుంటారు. ఆదాయం ఎక్కువగా రాకున్నా కులవృత్తిని కొనసాగించడం తనకు సంతోషంగా ఉందని వీరప్ప.. 'సాక్షి'తో తెలిపారు.



కల్హేర్: మట్టి వినాయక ప్రతిమలు తయారు చేస్తున్న వీరప్ప

చిట్టి చేతుల్లో లంబోదరుడి రూపం

మట్టి ప్రతిమలు తయారుచేస్తున్న బద్దిపగడ జేపీ తండా విద్యార్థులు



వినాయకునికి పూజలు చేస్తున్న విద్యార్థులు,

నంగునూరు(సిద్దిపేట): బద్దిపడగ మధిర జేపీ తండాకు చెందిన ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సంగు రామకృష్ణ సూచనల మేరకు విద్యార్థులు ఐదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఏటా వినాయక చవితికి ఐదు రోజుల ముందుగా చెరువు నుంచి బంక మట్టి తీసుకొచ్చి విగ్రహాలు తయారుచేస్తున్నారు. ఈ సంవత్సరం విద్యార్థులు మాలోతు శ్రీజ, బానోతు అరుణ, బుక్య ఐశ్వర్య, బుక్య హారిక మంగళవారం మూషిక వాహనుడి విగ్రహాన్ని తయారు చేసి పాఠశాల ముందు ప్రతిష్ఠించారు. మట్టి ప్రతిమల వల్ల కలిగే లాభాలతో పాటు రంగురంగుల విగ్రహాల వల్ల పర్యావరణానికి కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



చిన్నారులను స్ఫూర్తిగా తీసుకుందాం

పాఠశాలలో ప్రతి సంవత్సరం మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటుచేస్తున్నాం. ఇందుకోసం విద్యార్థులు చాలా కష్టపడుతున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామస్తులు కూడా మట్టి ప్రతిమలు వినియోగిస్తే.. పర్యావరణానికి మేలు చేకూరుతుంది.
– రామకృష్ణ హెచ్‌ఎం

వర్గల్ నవోదయలో ముగిసిన బాల్‌గేమ్స్ పోటీలు
సత్తా చాటిన నవోదయన్స్
రాష్ట్రస్థాయికి పలువురు ఎంపిక



నవోదయం



సల్మాన్ (బ్యాడ్మింటన్ ప్లేయర్)

వర్గల్(గజ్వేల్):

చదువుతో పాటు ఆటపాటల్లోనూ సత్తా చాటుతామని నవోదయ విద్యార్థులు మరోసారి నిరూపించారు. రెండు రోజులుగా మెదక్ జిల్లా వర్గల్ నవోదయ వేదికగా కొనసాగిన బాల్‌గేమ్స్‌లో వారంతా అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

బ్యాడ్మింటన్‌లో 'సల్మాన్' సవాల్



నిజామాబాద్ నవోదయకు చెందిన 11వ తరగతి విద్యార్థి మహ్మద్ సల్మాన్ అహ్మద్ సొంత గ్రామం మెదక్ జిల్లాలోని నారాయణఖేడ్. తండ్రి ఇక్బాల్ వస్త్ర వ్యాపారి. ఎనిమిదో తరగతిలో తొలిసారి అండర్–14 విభాగం నుంచి 2014–15 క్లస్టర్ మీట్‌కు బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా ఎంపికయ్యాడు. ఉత్తరప్రదేశ్ మహారాజ్‌గంజ్‌లో నిర్వహించిన నేషనల్ మీట్, జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్‌ఐ టోర్నీలో సైతం జయకేతనం ఎగరేశాడు. 2015–16లో అండర్–17 విభాగం నుంచి వరుసగా రెండోసారి జాతీయ, ఎస్‌జీఎఫ్‌ఐ టోర్నీలో విజేతగా నిలిచాడు. 2016–17లో అండర్–19 విభాగం నుంచి జాతీయ స్థాయి విజేతగా నిలిచాడు. ఈక్రమంలో వర్గల్ మీట్‌లో సత్తాచాటి రాష్ట్ర జట్టు తరపున పేరు ఖరారు చేసుకున్నాడు.

గోల్‌మేకర్‌గా 'ప్రీతి' టాప్



వర్గల్ నవోదయ పదో తరగతి విద్యార్థిని కాంబ్లి ప్రీతి.. సొంత గ్రామం జహీరాబాద్. తండ్రి ప్రతాప్ ఆర్టీసీ డ్రైవర్. తల్లి అనిత టీచర్. స్థానిక నవోదయలో పీడీ హేమలత కోచింగ్‌లో హ్యాండ్ బాల్ క్రీడాకారిణిగా రాటుతేలింది. క్లస్టర్, రీజినల్ టోర్నీల్లో సునాయాస విజయాలతో సత్తాచాటిన ప్రీతి.. 2014–15, 2015–16లో రెండుసార్లు జాతీయ స్థాయిలో విజేతగా నిలిచింది. 2014–15లో ఎస్‌జీఎఫ్‌ఐలో గోల్‌మేకర్‌గా సత్తాచాటింది. 2016–17లో అరుణాచల్‌ప్రదేశ్‌లోని మనాలీకు అడ్వంచర్ టూర్‌కు వెల్లిన ప్రీతి.. వర్గల్ బాల్‌గేమ్స్ మీట్‌లో సత్తాచాటి రీజినల్స్‌కు ఎంపికైంది.

గురితప్పని 'అర్జునుడు'



ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్–కాగజ్‌నగర్ నవోదయకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి మాడావి అర్జున్ బాస్కెట్‌బాల్‌లో సత్తా చాటుతున్నాడు. సొంత గ్రామం ఉట్నూరు మండలం సాలెవాడ–బీలో పల్లెటూరు. తండ్రి శ్యాంరావు ఆటో డ్రైవర్. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన అర్జున్ నవోదయలో వచ్చిన ప్రతి అవకాశం అందిపుచ్చుకుని బాస్కెట్‌బాల్ క్రీడాకారుడిగా ఎదిగాడు. నవోదయ గేమ్స్‌లో అండర్–14 విభాగం నుంచి 2016–17లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచాడు. ప్రస్తుతం వర్గల్ మీట్‌లో చక్కని ప్రతిభతో అండర్–17 విభాగం నుంచి రీజినల్స్‌కు ఎంపికయ్యాడు.

వాలీబాల్‌లో 'హర్షిణి'



వరంగల్ నవోదయ తొమ్మిదో తరగతి విద్యార్థిని భూక్యా హర్షిణి వాలీబాల్‌లో రాణిస్తోంది. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి సొంత గ్రామం. తండ్రి వీరన్న ఉపాధ్యాయుడు. అండర్–14 విభాగం నుంచి వాలీబాల్ క్రీడాకారిణిగా ప్రతిభ చాటిన హర్షిణి.. 2016–17లో జాతీయ స్థాయిలో మెరిసింది. వర్గల్ మీట్‌లో చక్కని ప్రదర్శనతో రీజినల్ టోర్నీ జట్టుకు ఎంపికైంది.

హ్యాండ్‌బాల్‌లో 'ప్రతాప'ం



వర్గల్ నవోదయ పన్నెండో తరగతి విద్యార్థి మెరావత్ ప్రతాప్.. హ్యాండ్‌బాల్ క్రీడాకారుడిగా విద్యాలయానికే వన్నెలద్దుతున్నాడు. జహీరాబాద్ సొంత గ్రామం. తండ్రి శంకర్ సామాన్య రైతు. పేద కుటుంబం నుంచి వచ్చిన ప్రతాప్ హ్యాండ్‌బాల్ క్రీడాకారుడిగా నిలదొక్కుకున్నాడు. గోల్ సాధించడంలో దిట్టగా పేరు సాధించాడు. 2016–17లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచి అబ్బురపరచాడు. వర్గల్ మీట్‌లో అండర్–19 విభాగం నుంచి రీజినల్స్‌లో జట్టుకు ఎంపికయ్యాడు.

వర్గల్ నుంచి 54 మంది ఎంపిక



రీజినల్ మీట్‌కు ఎంపికైన వర్గల్ నవోదయ బాలికలతో అధికారులు

వర్గల్(గజ్వేల్): రీజినల్ పోటీల్లో తలపడే రాష్ట్ర జట్టులో వర్గల్ నవోదయ విద్యార్థులు.. బాలుర వాలీబాల్ జట్టులో నలుగురు, బాస్కెట్‌బాల్‌లో 10 మంది, ఫుట్‌బాల్‌లో ఏడుగురు, హ్యాండ్‌బాల్‌లో 11 మంది, బాలికల వాలీబాల్ జట్టులో ఒకరు, బాస్కెట్ బాల్‌లో ఎనిమిది మంది, హ్యాండ్ బాల్‌లో 13 మంది ఎంపికయ్యారు.



వర్గల్ నవోదయ నుంచి ఎంపికైన బాలురు

వినాయక చవితి ఉత్సవాలకు
సర్వం సిద్ధం

- మండపాలు సిద్ధం చేస్తున్న ఉత్సవ కమిటీలు
- పట్టణంలో మొదలైన ఆధ్యాత్మిక సందడి

మండపాల్లో కొలువు దీరేందుకు సిద్ధంగా ఉన్న వినాయకుడు





ముస్తాబవుతున్న వినాయక మండపం

మెదక్ మున్సిపాలిటీ: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు మెదక్ పట్టణం ముస్తాబవుతోంది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను తీసుకొచ్చి మెదక్ పట్టణంలో పలు చోట్ల పెట్టి విక్రయిస్తున్నారు. మెదక్ పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు, ఉత్సవ కమిటీలు విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. ఉత్సవాలు రెండు రోజులే ఉండటంతో పట్టణంలోని అన్ని వార్డుల్లో ఉత్సవ కమిటీలు జోరుగా మండపాలను ముస్తాబు చేస్తున్నారు. అలాగే పట్టణంలోని అన్ని జనరల్‌స్టోర్లలో పండగకు సంబంధించిన సామాగ్రిని పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు. పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల ఉత్సవ కమిటీలు జోరుగా విక్రయాలు చేస్తుండటంతో పట్టణమంతా అప్పుడే పండగ సందడి మొదలైంది. పట్టణంలోని జేఎన్‌రోడ్డు, చిల్డ్రన్స్‌పార్కు, వేణుగోపాల స్వామి ఆలయం, పెద్దబజార్, కోలిగడ్డ హనుమాన్‌ఆలయం ప్రాంతాల్లోని ఉత్సవ కమిటీలు భారీ విగ్రహాల ఏర్పాటుకు మండపాలను సిద్ధం చేస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలను పట్టణంలో భారీ ఎత్తున నిర్వహించనున్నారు. పట్టణంలో సుమారు 150పైగా వినాయక మండపాలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే ఉత్సవ కమిటీలన్ని మండపాలను సిద్ధం చేసుకున్నాయి. మరికొన్ని భారీ మండపాలు ఇంకా ముస్తాబవుతున్నాయి. విభిన్న రూపాల్లో ఉన్న విగ్రహాలను కొనుగోలు చేసేందుకు నిర్వాహకులు ఉత్సాహం చూపుతున్నారు. హైదరాబాద్‌తోపాటు దూర ప్రాంతాల నుంచి భారీ విగ్రహాలను తీసుకొచ్చి మండపాల్లో ప్రతిష్ఠించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈసారి మెదక్ పట్టణంలో వినాయక విగ్రహాల అమ్మకానికి దుకాణాలు అధికంగానే వెలిశాయి. దీంతో వీధులు, మార్కెట్‌లలో మరింత సందడి నెలకొంది.

నిరుపేద విశ్వబ్రాహ్మణులకు ఆర్థికసాయం



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

రామాయంపేట (మెదక్): కులవృత్తికి సరైన ఆదరణలేక విశ్వబ్రాహ్మణులు అర్ధాకలితో దుర్భర జీవితం గడుపుతున్నారని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ మైలవరం మెదక్ రాములు ఆచారి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్వర్ణకార సంఘం భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తాము గతంలో విశ్వబ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. సంఘంలో పేదలను గుర్తించి వారికి ఆర్థిక సహాయం కోసం ప్రతిపాదిస్తున్నామని, ఈ మేరకు నిరుపేదస్థితిలో ఉన్న కంచరి బాలకృష్ణ ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి చేయగా త్వరలో అందజేయనున్నట్టు రాములు ఆచారి ప్రకటించారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు ధర్మాచారి, వడ్ల వెంకటనర్సింలు, ప్రధాన కార్యదర్శి కమ్మరి అంజయ్యచారి. సహాయ కార్యదర్శి పూన రవీందర్, కోశాధికారి కమ్మరి చంద్రమౌళి, స్వర్ణకార సంఘం గౌరవాధ్యక్షుడు సురేందర్‌ఆచారి, ఇతర ప్రతినిధులు భాస్కర్, నర్సింహాచారి, నముండ్ల శ్రీనివాస్, ముకుందం, రామకృష్ణ, రమేశ్‌చారి, శ్రీకాంత్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు

పోలీసులు నచ్చజెప్పడంతో ధర్నా విరమణ



శీలాంపల్లి గేటు వద్ద విద్యార్థుల ధర్నా

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రమైన చిలప్‌చెడ్ పరిధికి చెందిన శీలాంపల్లి గేటు వద్ద విద్యార్థులు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ జోగిపేట, నర్సాపూర్ రహదారిపై ధర్నా చేపట్టారు. మంగళవారం జరిగిన ధర్నా కార్యక్రమంతో సుమారు గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు తమకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. తాము సోమక్కపేట్ నుండి శీలంపల్లి గేటుకు రావడానికి, తిరిగి వెళ్లడానికి సుమారు 8 కిమీ నడవాల్సి ఉంటుందన్నారు. దాంతో కాలేజీ రాకపోకలకు ఆలస్యమై చదువుకునేందుకు సమయం దొరకడం లేదన్నారు. సంవత్సరం క్రితం జోగిపేట–కౌడిపల్లి బస్సు సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం దాన్ని నిలిపివేశారన్నారు. జోగిపేట– నర్సాపూర్ రూట్లో వచ్చే బస్సులు కూడా సమయానికి రావడం లేదన్నారు. చిలప్‌చెడ్ మండలంగా ఏర్పడిన తర్వాత కూడా ఇక్కడి విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకునే అధికారులు, నాయకులు కరువయ్యారన్నారు. ట్రాఫిక్ స్తంభించడంతో రంగంలోకి దిగిన పోలీసులు విద్యార్థుల సమస్యలు విని, వారికి నచ్చజెప్పడంతో విద్యార్థులు శాంతించారు. అంతకుముందు వస్తున్న బస్సు పునరుద్ధరించకపోతే మండలస్థాయిలో ధర్నా చేపడుతామని విద్యార్థులు తెలిపారు.

సెప్టెంబర్ 3 నుంచి పొరదేవి దీక్షలు

అల్లాదుర్గం(మెదక్): సెప్టెంబర్ 3 నుంచి గిరిజనుల ఆరాధ్యదేవత పొరదేవి దీక్షలు ప్రారంభమవుతాయని బంజారాభేరీ జిల్లా నాయకులు మోహన్‌రాథోడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల 3 నుంచి 23 వరకు దీక్షలు కొనసాగుతాయన్నారు.సెప్టెంబర్ 2న పుల్కల్ మండలం బొమ్మరెడ్డి గూడెం తండాలో దీక్ష చేపట్టే వారికి రామ్‌రావు మహరాజ్ మాలధారణ చేస్తారని చెప్పారు. దీక్షలు చేపట్టే గిరిజనులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. దీక్ష చేపట్టిన వారు 21 రోజులు నిష్టతో శ్రీ జగదాంబ భవాని దీక్ష చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. దీక్ష పూర్తయిన తర్వాత పొరదేవికి చేరుకుని దీక్ష విరమించాల్సి ఉంటుందని తెలిపారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు



ఐకేపీ ఏపీఎం కిషన్

వెల్దుర్తి(తూప్రాన్): 10 నుంచి డిగ్రీ వరకు చదివి పాస్ లేదా ఫెయిలైన నిరుద్యోగ యువకులకు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించడానికి ఐకేపీ ద్వారా ఉచిత శిక్షణకు ఇవ్వనున్నట్లు ఏపీఎం కిషన్ తెలిపారు. ఈ నెల 25 నుంచి మెదక్‌లోని ఐకేపీ కార్యాలయంలో అర్హత కలిగిన యువకులు ఆధార్, రేషన్‌కార్డుల జిరాక్సులు, నాలుగు ఫోటోలను జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 90 రోజుల పాటు శిక్షణ, ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం ప్రైవేటు కంపెనీల్లో అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

ఒకటిన సామూహిక సెలవు

తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాలసభ్యులు



చిలప్‌చెడ్‌లో వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రామాయంపేట (మెదక్) : నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో తాము చేపట్టిన దీక్షలో భాగంగా సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు పెట్టి నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలంగాణా కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం నాడు రామాయంపేటలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర కార్యదర్శి యాదవరెడ్డి, జిల్లా కార్యదర్శి నవీన్ రత్నాకర్ మాట్లాడుతూ ఈఆందోళనకు టీపీటీఎఫ్, పీఆర్టీయూ, ఎస్టీయు, తపస్, టీటీయూ తదితర సంఘాల ప్రతినిధులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తు చేశారు. ఒకటిన ఉపాధ్యాయులంతా సామూహికంగా సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో జరిగే ఆందోళనలో పాల్గొనాలని వారు సూచించారు. అంతకుముందు వారు నిరసనకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో రామాయంపేట, నిజాంపేట మండలాల పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు నర్సాగౌడ్, రాజయ్య, వెంకటస్వామి, రవీందర్‌గౌడ్, చక్రవర్తి, శేఖర్, గోపాల్ రెడ్డి, రాములు, రవీందర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలకేంద్రమైన చిలప్‌చెడ్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్‌న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానం ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని, దీనిని నిర్మూలించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూసెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి, జిల్లా కేంద్రాల్లో ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్, కార్యదర్శి కనకరాజు, టీపీటీఎఫ్ అధ్యక్షుడు రతన్, కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, యూపీఎస్సీ సభ్యులు గురివినాయుడు, రగ్యా, విఠల్, మల్లికార్జున్, నాగరాణి, సత్యవతి, రుక్మిణి, మల్లారెడ్డి, శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న చేలల్లో అడవి పందుల బీభత్సం



వెల్దుర్తి శివారులో మొక్కజొన్నను ధ్వంసం చేసిన అడవి పందులు

వెల్దుర్తి(తూప్రాన్): ఆరుగాలం కష్టపడి, వేలాది రూపాయలు అప్పులు చేసి లాగోడి పెట్టి రాత్రనక పగలనక కష్టపడి పండించిన మొక్కజొన్న చేతికి వచ్చే సమయంలో అడవి పందుల పాలవుతోందని రైతులు కంటతడి పెడుతున్నారు. రాత్రి వేళల్లో మొక్కజొన్న చేలల్లోకి అడవి పందులు మందలుగా వస్తూ పంటను ధ్వంసం చేస్తున్నాయనీ వెల్దుర్తితో పాటు మండలంలోని బొమ్మారం, నాగ్సాన్‌పల్లి, కొప్పులపల్లి, హస్తాల్‌పూర్, చెర్లపల్లి, ఎల్కపల్లి, యశ్వంతరావుపేట, అచ్చంపేట, హక్కింపేట, కుకునూర్, దామరంచ, మంగళపర్తి, మానెపల్లి, ధర్మారం, అందుగులపల్లి గ్రామాలు అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్నందున అర్ధరాత్రి వేళల్లో పందులు వచ్చి కంకులు పెట్టిన మొక్కజొన్న పంటలను ధ్వంసం చేస్తున్నాయనీ రైతులు వాపోతున్నారు. దీంతో తీవ్రంగా నష్టం వాటిల్లి తాము అప్పులపాలయ్యే ప్రమాదం ఉందనీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి అడవుల్లో ఉన్న పందులను పంట పొలాలకు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అంతు చిక్కని వ్యాధితో అతలాకుతలం


అంతు చిక్కని వ్యాధితో మంచం పట్టిన లక్ష్మి

- వ్యాధిని నిర్ధారించలేకపోతున్న వైద్యులు
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

దుబ్బాకరూరల్(దుబ్బాక):అంతు చిక్కని వ్యాధితో దుబ్బాక మండలం పెద్దగుండవెల్లికి చెందిన నర్ర లక్ష్మి(45) మూడు సంవత్సరాల నుంచి బాధపడుతోంది. మొదట్లో ఆరోగ్యం బాగా లేకపోవడంతో వైద్యం చేయించుకుంది. చిన్న పాటి వైద్యం చేయించుకుంటే తగ్గుతుందని అనుకున్న ఆమెకు రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుంది తప్పా ఆరోగ్యం మెరుగవడం లేదు. పలు చోట్ల వైద్యులు పరీక్షలు చేస్తే ఆమెకు ఎలాంటి జబ్బు బయట పడలేదు. జబ్బు బయటపడక పోవడంతో వైద్యులు హైదరాబాద్ యశోద ఆస్పత్రికి వెళ్లామని చెప్పారు. అక్కడ కూడా లక్ష్మికి వచ్చిన జబ్బును గుర్తించ లేకపోయారు. ఇంటికి వచ్చిన తర్వాత కూడా ఆరోగ్యం క్షిణిస్తుంది. ఏమైంది ఈ వ్యాధి ఎందుకు బయట పడత లేదని బెంగపెట్టుకుంది. ఇప్పటి వరకు వైద్యం కోసం ఎకరం భూమి అమ్ముకుని రూ.5లక్షల వరకు ఖర్చు చేశారు. వీరికి భర్త రాజయ్య, కుమారుడు పర్శరాములు ఉన్నారు. యశోద ఆస్పత్రి వైద్యులు అన్ని విధాల ప్రయత్నించి కొంత మేరకు వ్యాధిని శస్త్ర చికిత్స ద్వారా నయం చేయడానికి రూ.15లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. చేతిలో చిల్లి గవ్వ లేక ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో వైద్యం చేయించు కోవడం లేదు.

చేతిలో చిల్లిగవ్వలేదు..



అంతు చిక్కని వ్యాధితో నా భార్య ఆమె శరీరం ఊగుతుంది. ఎకరం భూమి అమ్మి మూడు సంవత్సరాల నుంచి రూ.5లక్షల వరకు ఖర్చు చేసినం. మాది ఆర్థిక స్థోమత లేని కుటుంబం. నాకు ఒక్క కొడుకు వాడికి ఎక్కువ తెలువది. చివరికి యశోధ ఆస్పత్రికి వెళ్తే డీప్ బ్రెయిన్ స్టిమ్యూలేషన్‌గా గుర్తించి శస్త్ర చికిత్స చేసి నయం చేద్దామని చెప్పిండ్రు. అందుకు రూ.16.5లక్షల వరకు ఖర్చయితదన్నరు. ఉన్న భూమిని అమ్మితి చేతిలో చిల్లి గవ్వలేక పోయే. దయ చేసి ప్రభుత్వం, ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థికసాయం చేస్తే నా భార్యకు మళ్లీ జీవం పోసినవారవుతారు. సాయం అందించదలిచన వారు 9494982987 నంబరును సంప్రదించగలరు.

–నర్ర రాజయ్య, లక్ష్మి భర్త

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

కలెక్టర్ వెంకట్రామిరెడ్డి


పూజలు చేస్తున్న కలెక్టర్ దంపతులు

కొండపాక(గజ్వేల్): దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని కలెక్టర్ వెంకట్రాంరెడ్డి అన్నారు. కొండపాక మండల పరిధిలోని మర్పడ్గలోని విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్రం నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ, బ్రాహ్మణులు కలెక్టరు దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. మొదటి సారి దేవాలయానికి కలెక్టరు దంపతులు రావడంతో విజయ దుర్గా మాత శేశ వస్త్రాలు, పూలు, పండ్లు, గాజులను నిర్వాహకులు అందజేశారు. స్థానిక తహసీల్దార్ ఆరీఫా కలెక్టర్ దంపతులను శాలువాతో సన్మానించారు. అనంతరం దేవాలయం ఆవరణలో కలెక్టర్ సతీమణి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, కొండపాక తహశీల్దార్లు శ్రీనివాస్, ఆరీఫా, వీర్వోలు రవీందర్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికను ఆదుకోరూ..


విద్యార్థి నాగమణి

సిద్దిపేట రూరల్ : మండల పరిధిలోని రాఘవాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అనాథ బాలిక నాగమణి కిడ్ని, గొంతు సంబంధిత వ్యాధులతో తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొటుందని, ఆమె చికిత్సకు ఎవరైనా దాతలు సహకరించాలని పాఠశాల ఇన్‌చార్జి పద్మ కోరారు. మంగళవారం అమె విలేకరులతో మాట్లాడుతూ నాగమణిని ప్రభుత్వం అనాథ బాలికగా గుర్తించి పాఠశాలలో చేర్పించారు. ఇప్పుడు ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యం చేయించడానికి ఎవరూ లేనందున హాస్టల్‌లోనే ఉంచుతున్నామన్నారు. ప్రభుత్వంగాని, ఎవరైనా దాతలు గాని సరైన వైద్యం చేయిస్తే చదువుకొని మంచి పేరు తెచ్చుకుంటానని బాలిక తెలిపింది.

భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ వెంకట్రామిరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి

సిద్దిపేట టౌన్: జిల్లా పరిధిలో నిర్మించతలపెట్టిన మల్లన్న సాగర్, కొండ పోచమ్మ జలాశయాల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకట్రామిరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో జేసీ పద్మాకర్‌తో కలిసి అటవీ, ఆర్‌డబ్ల్యూఎస్ ,ఉద్యానవన, ఆర్‌అండ్‌బీ, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్‌లతో కొండ పోచమ్మ, మల్లన్న సాగర్ భూసేకరణ ప్రక్రియపై గ్రామాల వారీగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూములకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలని సూచించారు. నిర్వాసితుల భూములకు స్ట్రక్చర్ విలువను వెంటనే మదింపు చేయాలని అధికారులను ఆదేశించారు. అసైన్డ్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలతో, మ్యాపులతో రిపోర్టు చేయాలని ఆదేశించారు. పట్టా భూములకు సంబంధించి గ్రామాల వారీగా సమీక్ష నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి అవసరమైన ప్రాథమిక ప్రకటన, రూఢీ ప్రకటనలు పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసి జారీ చేయాలని ఆదేశించారు. భూసేకరణను వేగంగా పూర్తి చేసి నష్టపరిహారం త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో ఆర్డీఓలు ముత్యంరెడ్డి, విజయేందర్, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీధర్ రావు, జిల్లా ఉద్యాన అధికారి రామలక్ష్మి, ఆర్‌డబ్ల్యూస్ ఈఈ శ్రీనివాసచారి, ఆర్‌అండ్‌బీ ఈఈ బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

2013 చట్టం పరిధిలో భూసేకరణ చేయాలి


దీక్షలో కూర్చున్న గ్రామస్తులు

తొగుట(దుబ్బాక): ప్రాజెక్టుల నిర్మాణం కోసం 2013 చట్టం పరిధిలో భూసేకరణ చేయాలని వేములఘాట్ గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొమురవెల్లి మల్లన్న సాగర్ ముంపు గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 444వ రోజుకు చేరాయి. మంగళవారం దీక్షలో పోశయ్య, కనకారెడ్డి, సత్తయ్య, నర్సింహారెడ్డి, నాగరాజు, రాజయ్య, ఉపేందర్‌రెడ్డి, రాజేశం, ఐలయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

గజ్వేల్‌లో 'కొత్వాల్ వెంకట్రామిరెడ్డి' జయంతి


నివాళులు అర్పిస్తున్న సంఘం సభ్యులు

గజ్వేల్‌రూరల్ : రాజా బహదూర్ కొత్వాల్ వెంకట్రామిరెడ్డి జయంతిని గజ్వేల్‌లో రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సలహాదారు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వందేళ్ల క్రితమే విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు విజయా భాస్కర్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, ఊడెం కృష్ణారెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య

సిద్దిపేట ఎడ్యుకేషన్ : జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని డీఈఓ కృష్ణారెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇటీవల పలు జర్నలిస్టు సంఘాల నాయకుల వినతి మేరకు ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర్వుల ఆదేశాలతో జర్నలిస్టుల పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో ఉచితంగా చేర్చుకోవాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఆయన సూచించారు.

ప్రజా విశ్వాసం కోల్పోయిన సర్కారు


జెండా ఆవిష్కరిస్తున్న ప్రతాప్‌రెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): టీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల విశ్వాసం కోల్పోయిందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం చిన్నకోడూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం పథకాల పేరిట ప్రజలను మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు దరిపల్లి చంద్రం, మధుసూదన్‌రెడ్డి, అలసాని రాజశ్రీ, గట్టు శ్రీనివాస్, దరిపల్లి శ్రీను, పాతూరి ఎల్లారెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్



సిద్దిపేటఎడ్యుకేషన్ : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్‌వీ శ్రీకాంత్ నియమించారు. మంగళవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూ పాక శ్రీనివాస్ జిల్లా కమిటీలో పలువురికి నియామక ఉత్తర్వులు అందజేశారు. సహాయ కార్యదర్శులుగా మధు, హరీశ్, ఉపాధ్యాక్షులుగా పవన్, తిరుపతి, కోశాధికారిగా అజారొద్దిన్‌లను నియమించారు.

మన సిద్దిపేట
సాక్షి సిద్దిపేట
బుధవారం | ఆగస్టు | 23 | 2017

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ



నరికేస్తున్నారు

నంగునూరు(సిద్దిపేట): హరితహారం కింద ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటుతోంటే కొందరు మాత్రం ఏపుగా పెరిగిన చెట్లను ఇష్టారీతిన నరికేస్తున్నారు. నంగునూరు మండలం నర్మేట శివారులోని ఓ సోలార్ ప్లాంట్ నుంచి పాలమాకులలోని సబ్‌స్టేషన్ వరకు స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈక్రమంలో గ్రామ శివారులోని ఓ ఫౌల్ట్రీ వద్ద చెట్లను ఇలా నరికేశారు.

పంచాయతీలో అవినీతిపై విచారణ

- తడ్కపల్లిలో రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు
- పది రోజుల్లో నివేదిక: ఈఓపీఆర్డీ



విచారణ చేస్తున్న ఈఓపీఆర్డీ

సిద్దిపేటఅర్బన్: మండలంలోని తడ్కపల్లి పంచాయతీలో సర్పంచ్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఇటీవల పలువురు వార్డు సభ్యులు ఎంపీడీఓకు చేసిన ఫిర్యాదుపై మంగళవారం అధికారులు స్పందించారు. ఈఓపీఆర్డీ వేదవతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. ప్రధానంగా గ్రామంలో లేఅవుట్లకు అనుమతి ఇవ్వకుండా సర్పంచ్ డబ్బులు తీసుకుని లేఅవుట్లను ప్రోత్సహిస్తున్నారని ఫిర్యాదులో పలువురు సభ్యులు ఆరోపించారు. పంచాయతీ పరిధిలోని చెట్లను కొట్టి, పాత బావి మోటార్లను, పైప్‌లైన్‌లను అమ్ముకున్నారని, వచ్చిన డబ్బుల లెక్క పంచాయతీకి చూపడం లేదని అన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ పనుల్లో నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు ఒక్కో ఇంటి నుంచి రూ. వెయ్యి వసూలు చేశారని, మహిళలకు గ్యాస్ పంపిణీకి రూ. 2,700 చొప్పున వసూలు చేశారనే ఆరోపణలున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వాటన్నింటికి పాలకవర్గ తీర్మానాలు లేకుండానే వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి రికార్డులు చూపారన్న ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీలోని రికార్డులను ఈఓపీఆర్డీ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈఓపీఆర్డీ వేదవతి మాట్లాడుతూ ఎంపీడీఓ ఆదేశాలతో పంచాయతీలో సర్పంచ్ అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. లేఅవుట్ల విషయంలో పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వలేదన్నారు. డబ్బుల వసూలుపై పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు వివరించారు. రికార్డులను పరిశీలించి పది రోజుల్లో ఎంపీడీఓకు నివేదిక ఇస్తామని ఈఓపీఆర్డీ తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ హేమలత, సర్పంచ్ బాల్‌నర్సయ్య, గ్రామ నాయకులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలు సాధిద్దాం



చేర్యాల(సిద్దిపేట): సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషిచేయాలని సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం నర్సింహులుగౌడ్ అన్నారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి, పెదరాజుపేట, నాగపురి గ్రామాల్లో మండలాధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌తో 367వ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు సోమయ్య, రాములు, కనకయ్య, చంద్రయ్య, శ్రీనివాస్, మల్లయ్య, బాలయ్య, సత్యనారాయణ, యాదగిరి, గురువయ్య, దుర్గయ్య, రమేశ్ పాల్గొన్నారు.

నేడు రైతు సంఘాల సమాఖ్య సమావేశం

సిద్దిపేటప్రశాంత్‌నగర్:

రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య సమావేశాన్ని నూతన వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి హన్మంతరెడ్డి హాజరవుతారని తెలిపారు. సమావేశంలో రైతుల సమస్యలు, గ్రామకమిటీల నిర్మాణం తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నీటి సమస్య పరిష్కరిస్తాం

సిద్దిపేట జోన్: విలీన వార్డుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చైర్మన్ రాజనర్సు పేర్కొన్నారు. ప్రశాంత్‌నగర్ 28వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మి రాజుతో కలిసి పర్యటించారు. 'మిషన్' పనుల్లో జాప్యంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఆపరేషన్‌కు ఆర్థికసాయం

సిద్దిపేటప్రశాంత్‌నగర్: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రూ. రెండువేల ఆర్థికసాయాన్ని అందించారు. క్లబ్ ప్రతినిధులు రత్నాకర్, శివకుమార్, నవీన్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

బెజ్జంకి(సిద్దిపేట): విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని బెజ్జంకి ఎంపీపీ ఒగ్గు దామోదర్ సూచించారు. బాలుర పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడలను మంగళవారం ప్రారంభించారు. క్రీడలతో మానసికోల్లాసం, శరీర దారుఢ్యం పెరుగుతాయన్నారు. ఎంఈఓ పావని, ఎంపీటీసీలు కొండ్ల కవిత, లింగాల లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయురాలు రాణి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

నంగునూరు(సిద్దిపేట): మొక్కలను నాటి చక్కగా సంరక్షించినప్పుడే ప్రభుత లక్ష్యం నెరవేరుతుందని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నంగునూరులోని నల్లపోచమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్‌గౌడ్‌తో కలసి మొక్కలు నాటారు. సర్పంచ్ యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు రాజిరెడ్డి, మోహన్‌రెడ్డి, దుర్గేశం, మల్లేశం, శ్రీను, రాము, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులం పేరిట దూషించిన ఉపాధ్యాయుడిపై చర్యలకు డిమాండ్

బెజ్జంకి(సిద్దిపేట): ఈనెల 10న హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న జానీని కులంపేరుతో దూషించిన ప్రధానోపాధ్యాయుడు అల్లెంకి రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రూపేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

బెజ్జంకి(సిద్దిపేట): వసతి గృహాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. బెజ్జంకిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. విద్యా సంవత్సరం మొదలై మూడునెలలు గడిచినా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మెస్, కాస్మొటిక్ చార్జీలను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో భరత్, సాయి, రాజు, అనిల్, లింగం పాల్గొన్నారు.

Zone Guide

విశ్వకర్మ జనసేన ఉపాధ్యక్షుడిగా రవీంద్రాచారి

బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణ విశ్వకర్మ జనసేన జిల్లా ఉపాధ్యక్షుడిగా రేవోజు రవీంద్రాచారిని నియమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ బిల్లు వసూలు క్యాంప్

నంగునూరు(సిద్దిపేట): ఖానాపూర్, నర్మేట, సిద్దన్నపేట, పాలమాకుల, రాంపూర్ గ్రామాల్లో బుధవారం విద్యుత్ బిల్లుల వసూల్ క్యాంపు నిర్వహిస్తామని ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే క్యాంపులో వినియోగదారులు బిల్లులు చెల్లించాలని సూచించారు.

రేపు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అమరనాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం పది గంటలకు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా మట్టి విగ్రహాలు అందిస్తామని సమితి అధ్యక్షుడు చీకోటి మధుసూదన్ తెలిపారు. ఆరేళ్లుగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు

నంగునూరు(సిద్దిపేట): నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కిషన్ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో వృక్షశాస్త్రం బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీజీలో 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేటకమాన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి శేషు అన్నారు. మంగళవారం సిద్దిపేట బస్‌డిపో ఎదుట సామూహిక నిరాహార దీక్ష నిర్వహించారు. ఓడీ రద్దు చేయాలని, అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని, లాకౌట్లు ఆపాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు శోభన్, కార్యదర్శి లక్ష్మణ్ సంఘీబావం తెలిపారు.

ఇంటర్వ్యూ



ప్రభాకర్
అంశం: రైతుబజార్ సేవలు
ఎస్టేట్ అధికారి

సాక్షి: రైతు బజారు స్థితిగతులు ఎలా ఉన్నాయి?
అధికారి: సిద్దిపేటలోని రైతు బజారులో అన్ని వర్గాల రైతులకు వ్యాపారం చేసుకునేలా షెడ్లు ఏర్పాటు చేశాం. వసతులు కల్పించాం.
సాక్షి: రైతు బజారుకు నిత్యం వచ్చే వారి సంఖ్య?
అధికారి: రైతుబజారులో మూడువందలకు పైగా రైతులు విక్రయిస్తుండగా రోజూ వేలాది మంది ప్రజలు కొనుగోళ్ల కోసం వస్తారు.
సాక్షి: ఇటీవల వర్షాలకు రైతు బజారులో గుంతలతో ఏర్పడ్డ సమస్యను పరిష్కరించారా?
అధికారి: వర్షాలకు గుంతలు ఏర్పడిన విషయం వాస్తవమే. వాటికి మరమ్మతులు చేస్తున్నాం.
సాక్షి: వర్షాకాలం రైతులకు సరిపడా షెడ్లు అందుబాటులో ఉన్నాయా?
అధికారి: స్థానిక హైస్కూల్ మైదానంలోని విశాలమైన ప్రాంతంలో తాత్కాలికంగా రైతు బజారును ఏర్పాటు చేశాం. భారీ షెడ్లు రైతుల కోసంనిర్మించాం. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

–సిద్దిపేట జోన్

‘రెడ్ రివర్’ అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్ — ఇండియన్ జాగ్రఫీ — ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని ‘బిహార్ దుఃఖదాయని’ అని పిలుస్తారు
2) దామోదర్ నదిని ‘బెంగాల్ దుఃఖదాయని’ అని పిలుస్తారు
3) గండక్ నదిని ‘అసోం దుఃఖదాయని’ అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన ‘సుందర్‌బన్స్ డెల్టా’ ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. ‘జయమంగళి’ అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. ‘రెడ్ రివర్’ అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. ‘భీమ’ దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్



27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో ‘లూని’ నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. ‘లూనీ’ నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని ‘శిహావా’ ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన ‘మార్బుల్ ఫాల్స్’గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణీ

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనపావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని ‘కర్ణావతి’ అని పిలుస్తారు
2) వంశధార నదిని ‘లాంగుల్యా’ అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో ‘నారాయణి’ అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో ‘జమున’ అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. ‘నాళ్’ సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని ‘నేత్రావతి’ అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని ‘టోరి’ అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని ‘మౌ’ అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..

N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.



IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$

2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$

3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$

4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$

5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$

6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these

7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these

8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these

9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these

10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%

11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these

12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these

13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these

14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these

16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these

17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these

18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these

19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***

2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***

3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***

4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***

5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$
Ans: e

6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore$ C = 1000
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d

7. A $\Rightarrow \frac{1}{3}$ rd work in 4 days
A $\Rightarrow$ total work in
$3 \times 4 = 12$ days.
B $\Rightarrow \frac{1}{6}$ th work in 3days
B $\Rightarrow$ total work in
$6 \times 3 = 18$ days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
$2 \times 5 = 10$ days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c

8. (4 years) (6 years) (5 years)
$8 \times 4 + 10 \times 6 + 12 \times 5$
32 + 60 + 60 = 152%
152% $\Rightarrow$ 12,160
Principle $\Rightarrow$ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$
Ans: a

9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% $\Rightarrow$ 3375
Principle $\Rightarrow$ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$
Ans: b

10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d

11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a

12. 2B, 4R, 5G, 1Y
$P(\text{B or Y}) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$
Ans: b

13. A : B
$3 \times 4 : 5 \times t$
Profit ratio $= \frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***

14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
$\therefore x$ = Rs.500/- ***Ans: c***

15. 6 7 16 51 208 **?=1045** 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore$? = (208 + 1) × 5 = 1045
Ans: a


16. 3 5 8 12 17 **? = 23** 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore$? = 17 + 6 = 23 ***Ans: e***

17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***

18. 4 6 12 **?=30** 90 315 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore$? = 12 × 2.5 = 30
Ans: d


19. 18 21 16 **23** 12 25 ?=8
+3 -5 +7 –11 +13 –17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore$? = 25 – 17= 8 ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి–విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి–విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.



లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





శాంతియుతంగా నిర్వహిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి


సమావేశానికి హాజరైన మండపాల నిర్వాహకులు, మతపెద్దలు

- ప్రశాంతంగా గణేశ్ నవరాత్రులు జరుపుకోవాలి
- శాంతి సమావేశంలో ఇన్‌చార్జి సీపీ చంద్రశేఖర్‌రెడ్డి

సిద్దిపేటఅర్బన్:

జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరపుకోవాలని ఇన్‌చార్జి పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎన్‌జీఓ భవన్‌లో వివిధ మతాల పెద్దలు, పుర ప్రముఖులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మట్లాడుతూ.. ఈ నెల 25న ప్రారంభం కానున్న గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా ప్రతిఒక్కరు దృష్టి సారించాలన్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీసులకు మండపాల నిర్వాహకులు పూర్తి వివరాలను అందించాలని సూచించారు. గత ఏడాదిలా ఈసారి కూడా జిల్లా ప్రజలు శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. పోలీసులు అందిస్తున్న కరపత్రాలు ఆంక్షలు కాదని.. అవి కేవలం సూచనలు మాత్రమేనని చంద్రశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ చిరునామాలను పోలీస్‌స్టేషన్లలో ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ అనుమతులు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా గణేశ్ మండపాల వద్ద చర్యలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద చిన్న స్పీకర్లు ఏర్పాటు చేసుకునేందుకు ముందస్తుగా అనుమతులు పొందాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకే తక్కువగా సౌండ్ ఉండేలా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. అంతేకాకుండా మండపాల వద్ద సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సిద్దిపేట పట్టణంలో అన్ని మతాల వారు.. తమ పండుగలను ఇతర మతస్తులతో కలిసి నిర్వహించుకునే సంప్రదాయం ఉందని.. దానిని అదే విధంగా కొనసాగించాలన్నారు. అంతకు ముందు వివిధ మతాల నాయకులు వారి అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో జేసీ పద్మాకర్, అడిషనల్ సీపీ బాపురావు, ఆర్డీఓ ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, ఏసీపీ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

‘సదరన్’లో దివ్యాంగులకు ఉచిత వైద్య పరీక్షలు

సిద్దిపేటకమాన్: గ్రామీణులు సదరన్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ సురేశ్ బాబు, ఏపీడీ ఏకోండస్వామి తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లాలోని ఏరియా ఆస్పత్రిలోడీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సదరన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రి వైద్యులు మహేశ్, శ్రీనివాస్, సత్యం, సుశాంత్ తదితరులు 194 మంది దివ్యాంగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్థోపెడిక్ విభాగంతో 80 మందికి, ఈఎన్‌టీ 55 మందికి, ఎంఆర్ బైఎంఐతో 34 మందికి, వీఐ 25 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏరియా ఆస్పత్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు 84 మంది ఎంపిక


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): కొండపాకలోని వేదా ఇంటర్నేషనల్ పాఠశాల/కళాశాలలో మంగళవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో వివిద పాఠశాలలకు చెందిన 84 మంది విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. కొండపాక హైస్కూల్ బాలుర/బాలికల, మర్పడ్గ, సిర్సనగండ్ల, అంకిరెడ్డిపల్లి, బందారం, దుద్దెడ, కుకునూరుపల్లి, లకుడారం, ఎర్రవల్లి, కుకునూరుపల్లి సెయింట్ ఆన్స్ హైస్కూల్ నుంచి సుమారు 500 మంది విద్యార్థులు క్రీడలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు మురళీధర్, లక్ష్మణ్‌రావు, పీఈటీలు, తోట సతీశ్, రాజ్‌కుమార్, గంగా భవానీ, సంతోషి పాల్గొన్నారు.

మల్లన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష



దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

కొమురవెల్లి(సిద్దిపేట): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధి పనులపై దేవాదాయ ధర్మాదాయ శాఖ జాయింట్ కమిషనర్(ఆర్‌జేసీ) కృష్ణవేణి, ఎస్‌ఈ వెంకటరమణ, ఈఈ పురుషోత్తం ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. మంగళవారం మల్లికార్జునస్వామి దేవస్థాన కార్యాలయంలో ఈఓ రామకృష్ణారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లన్న దేవస్థానం వద్ద 100 గదుల ధర్మశాల నిర్మాణం కోసం స్థలం పరిశీలించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న 6 గదుల డార్మిటరీ హాల్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని సూచించారు. అధికారులు ముందుగా మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సిబ్బంది లడ్డూ ప్రసాదాలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రావుల సుదర్శన్, నీల చంద్రశేఖర్, ఏఈ ప్రతాప్, అర్చకులు ఉన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణకు యత్నం

సిద్దిపేటకమాన్: ప్రభుత్వరంగ బ్యాంకులను ప్రైవేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టాపురం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. మంగళవారం బ్యాంకు ఉద్యోగులు నిర్వహించిన సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పిట్ల మల్లేశం, ఎక్బాల్, చంద్రం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించండి..



సెల్ఫీ తీసి పంపండి

రసాయన పదార్థాలతో తయారు చేస్తున్న వినాయక విగ్రహాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఈ వినాయక చవితికి మీ వీధిలో లేదా మీ ఇంట్లో మట్టి గణనాథుడిని ప్రతిష్ఠించండి.

ఆ విగ్రహంతో సెల్ఫీ తీసి **90105 05588** నంబరుకు వాట్సాప్ చేయండి.
మీ పేరు, చిరునామా కూడా పంపండి.
ఎంపిక చేసిన ఫొటోలను ఆదివారం సంచికలో ప్రచురిస్తాం.



చిన్నకోడూరు(సిద్దిపేట): అధికారుల నిర్లక్ష్యం, ప్రజా ప్రతినిధుల ముందుచూపు కొరవడడంతో గ్రామ ప్రజలకు ఇబ్బందిగా మారింది. చిన్నకోడూరు మండల పరిధిలోని గోపులాపూర్ ఎదుల్ల వాడలో చేతి పంపు రోడ్డు నిర్మాణంలో కూరుకుపోయింది. నీరు ఉన్నప్పటికీ పట్టుకోవడానికి వీలు లేకపోవడంతో నీటి కోసం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.


మా ఫోన్ నంబర్ : 9866553321

ఎదురుచూపులు

- చెరువుల్లో స్వల్పంగా నీటి నిల్వలు
- గతేడాది వర్షపు నీటితోనే సాగు
- మిషన్ కాకతీయ పనులతో ఊరట

సిద్దిపేట జోన్: వరుణుడి కరుణ కోసం అన్నదాత ఆశగా ఎదురు చూస్తున్నాడు. ఆశించిన స్థాయి వర్షాలు లేక నియోజకవర్గంలోని చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు నామమాత్రంగానే ఉన్నాయి. ఇటీవలి వర్షాలకు కొంత నీరు చేరినా పూర్తిస్థాయిలో సాగుకు సరిపోయే స్థాయిలో లేవు. గతేడాది వర్షపు నీరే ప్రస్తుతం అన్నదాతకు ఆధారంగా మారింది.

మరోవైపు మిషన్ కాకతీయ పనులు రైతులకు ఊరట కలిగిస్తున్నాయి. వర్షం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాలే సాగుకు ఆధారమవుతున్నాయి. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, చిన్నకోడూరు, సిద్దిపేటతో పాటు బెజ్జంకి మండల పరిధిలో సుమారు 750 చెరువులు, కుంటలు ఉండగా వాటి కింద 11 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు నీటి పారుదల శాఖ రికార్డులు చెబుతున్నాయి.



జంగాల చెరువు

- సిద్దిపేట మండలంలోని 372 చెరువుల కింద నాలుగు వేల ఎకరాల పైచిలుకు ఆయకట్టు ఉంది. ఎన్సాన్‌పల్లి పెద్ద చెరువు కింద 420 ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం మిషన్ కాకతీయ పనులు కొనసాగుతుండటంతో చెరువులోకి 25 శాతం నీరు చేరింది. నారాయణరావుపేట చెరువులో ఆశించిన స్థాయిలో నీళ్లు లేవు.
- చిన్నకోడూరు మండల పరిధిలోని 120 చెరువులు, కుంటల కింద సుమారు 3వేల600 ఎకరాల ఆయకట్టు ఉండగా ప్రస్తుతం పూర్తి స్థాయిలో చెరువుల ఆధునికీకరణ పనులు కొనసాగుతున్నాయి. గతేడాది కురిసిన వర్షపు నీరే ప్రస్తుతం చెరువులు, కుంటల్లో స్వల్పంగా ఉంది. మండలంలోని మందపల్లి వాగుపై ఏడు చెక్‌డ్యామ్‌లు ప్రభుత్వం నిర్మించింది. ఇటీవల కురిసిన కొద్దిపాటి వానలతో వాటిలో స్వల్పంగా నీరు చేరింది.
- నంగునూరు మండలంలో వంద చెరువుల కింద 3వేల800 ఎకరాల ఆయకట్టు ఉంది. రాజగోపాల్‌పేట పెద్ద చెరువు కింద 519 ఎకరాల సాగుకు యోగ్యంగా ఉండగా.. గతేడాది కురిసిన వర్షపు నీరే చెరువులో నిల్వ ఉంది. రాజగోపాల్‌పేట, పాలమాకుల గ్రామాలతో పాటు పరిసర గ్రామాలకు భూగర్భ జలాల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది.
- బెజ్జంకి మండలం ముత్తన్నపేట జంగాలచెరువులో ఇటీవల కురిసిన వర్షాలకు నీళ్లు చేరి జలకళ సంతరించుకుంది. ఈ చెరువులో నీరు నిండితే ఆయకట్టు కింద ఉన్న సుమారు 210 ఎకరాల భూముల్లో మంచి పంటలు పండుతాయని రైతులు చెబుతున్నారు. మిషన్‌కాకతీయ పనులతో తవ్విన చెరువులో నీళ్లు చేరాయి. భూగర్భ జలాలు పెరిగి బావులు, బోర్లలో నీరు చేరి రెండు పంటలు సాగు చేసుకోవచ్చని రైతులు ఆశిస్తున్నారు. ఆయకట్టు భూములలో సుమారు 180ఎకరాల్లో పత్తి, 30 ఎకరాల్లో వరి సాగుచేస్తున్నారు.

చెరువు నిండితే రెండు పంటలు



జంగాల చెరువు నిండితే మా బోర్లు, బావులలో నీళ్లు చేరుతాయి. రెండు పంటలు సాగుచేసుకుంటాం. నాకు ఐదున్నర ఎకరాల భూమి ఉండగా నాలుగెకరాల్లో పత్తి, ఒకటిన్నర ఎకరంలో వరి సాగు చేస్తున్నాం. నీళ్లొస్తే రబీ లోనూ వరి వేస్తాను.

–కుంట రాములు, రైతు, కొత్తపల్లె

జాలుతోనే నీళ్లు



రాజగోపాల్‌పేట చెరువు నిండి అలుగు పారితే వచ్చే జాలుతో పాలమాకుల చెరువు ఆయకట్టుకు నీరందే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో వానలు లేక పంటలు ఎండే దశకు వస్తున్నాయి. వాన దేవుడి కరుణ కోసం ఎదురు చూస్తున్నాం.

–వేల్పుల ఐలయ్య, పాలమాకుల

న్యూస్ బాక్స్

దళిత వాడలపై నిర్లక్ష్యమా?

సమస్యల పరిష్కారానికి కేవీపీఎస్ వినతి



చిన్నకోడూరు(సిద్దిపేట): దళిత వాడల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నకోడూరు ఎంపీడీఓ జాఫర్ ఖాన్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎస్సీ కాలనీల్లో మురికి కాల్వలు అధ్వానంగా మారాయని, మురుగు నీరు నిలిచి దోమల బెడద పెరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. దళిత వాడలపై ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ సిబ్బంది కూడా దళిత వాడల్లో పర్యటించడం లేదన్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బాబు, రాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని జక్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు సిద్దిపేట ఎస్‌బీఐ ఏడీబీ సహకారంతో వాటర్ ఫిల్టర్‌ను మంగళవారం అందించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు బ్యాంకు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీ మట్టె బాల్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, హెచ్‌ఎం రాములు, ఎస్‌ఎంసీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

కొత్త భవనం నిర్మించాలని వినతి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మండలం వీరన్నపేటలో ఉన్నత పాఠశాలకు నూతన భవనం నిర్మించాలంటూ సర్పంచ్ వల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్ తదితరులు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి వినతిపత్రం అందించారు. పాఠశాల పైకప్పు కూలి సోమవారం ఉపాధ్యాయురాలికి గాయమైన సంఘటనను వారు ఎమ్మెల్యేకు వివరించారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా కొత్త భవనం నిర్మించాలని వారు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వెంటనే మంత్రి హరీశ్‌రావు, ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ధర్నా

సిద్దిపేట జోన్: సిద్దిపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీనియర్ నాయకుడు గుండ్ల జనార్దన్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ సిద్దిపేటలో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులతో గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు.

ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలోపేతం చేయాలి



సభ్యత్వం స్వీకరిస్తున్న ఉపాధ్యాయులు

నంగునూరు(సిద్దిపేట): విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రామస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం ముండ్రాయి, రాజగోపాల్‌పేట, పాలమాకుల, బద్దిపడగ, సిద్దన్నపేట, నంగునూరు, అక్కేనపల్లి, గట్లమల్యాల పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈసందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమగ్ర విద్యా విధానం లేక విద్యార్థులకు ఉచిత విద్య అందడంలేదన్నారు. ఆర్‌ఎంఎస్‌ఏ శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు ఎంఈఓ వెంటనే రవాణ భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నల్ల రవీందర్, మండలాధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, నాగరాజు, నాగయ్య, కిష్టయ్య, వెంకట్, బాలకిషన్, రాజు, ఉపేందర్, అమిదాబేగం తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఈఓపీఆర్డీని తొలగించాలి



సిద్దిపేటఅర్బన్: మండలంలోని మిట్టపల్లి పంచాయతీ పరిధిలోని హరిహర రెసిడెన్సీలో పంచాయితీ ఇంకా ఎన్నిరోజులకు తేల్చుతారు. ఇదే అంశంపై మంత్రి హరీశ్‌రావు, డీపీఓ స్థాయి అధికారులు చెప్పినా స్పందించరా? హరిహర పంచాయితీ తేలాలంటే ఈఓపీఆర్డీ వేదవతిని విధుల నుంచి తొలగించాలి. ఆమె నిర్లక్ష్యం వల్లే ఎటూ తేలడం లేదు.

–కనకమల్లయ్య, మిట్టపల్లి

వెండితెర



సిద్దిపేటలో..

నిన్ను కోరి
వెంకటేశ్వరా కళామందిర్
11.15, 2.15, 6.00,9.00.

శమంతకమణి
శ్రీనివాస్ డీలక్స్
11.15, 2.15, 6.00,9.00

పటేల్ ఎస్ఐఆర్
బాలాజీ డీలక్స్ 11.00, 2.00, 6.00, 9.15.

దువ్వాడ జగన్నాథం
సీతారామాంజనేయ

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

బెజ్జంకి(సిద్దిపేట): విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని బెజ్జంకి ఎంపీపీ ఒగ్గు దామోదర్ సూచించారు. బాలుర పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడలను మంగళవారం ప్రారంభించారు. క్రీడలతో మానసికోల్లాసం, శరీర దారుఢ్యం పెరుగుతాయన్నారు. ఎంఈఓ పావని, ఎంపీటీసీలు కొండ్ల కవిత, లింగాల లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయురాలు రాణి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి

నంగునూరు(సిద్దిపేట): మొక్కలను నాటి చక్కగా సంరక్షించినప్పుడే ప్రభుత లక్ష్యం నెరవేరుతుందని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నంగునూరులోని నల్లపోచమ్మ ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్‌గౌడ్‌తో కలసి మొక్కలు నాటారు. సర్పంచ్ యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు రాజిరెడ్డి, మోహన్‌రెడ్డి, దుర్గేశం, మల్లేశం, శ్రీను, రాము, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కులం పేరిట దూషించిన ఉపాధ్యాయుడిపై చర్యలకు డిమాండ్

బెజ్జంకి(సిద్దిపేట): ఈనెల 10న హుస్నాబాద్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుతున్న జానీని కులంపేరుతో దూషించిన ప్రధానోపాధ్యాయుడు అల్లెంకి రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రూపేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు.

హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

బెజ్జంకి(సిద్దిపేట): వసతి గృహాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి డిమాండ్ చేశారు. బెజ్జంకిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. విద్యా సంవత్సరం మొదలై మూడునెలలు గడిచినా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మెస్, కాస్మొటిక్ చార్జీలను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో భరత్, సాయి, రాజు, అనిల్, లింగం పాల్గొన్నారు.



నరికేస్తున్నారు

నంగునూరు(సిద్దిపేట): హరితహారం కింద ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా మొక్కలు నాటుతోంటే కొందరు మాత్రం ఏపుగా పెరిగిన చెట్లను ఇష్టారీతిన నరికేస్తున్నారు. నంగునూరు మండలం నర్మేట శివారులోని ఓ సోలార్ ప్లాంట్ నుంచి పాలమాకులలోని సబ్‌స్టేషన్ వరకు స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈక్రమంలో గ్రామ శివారులోని ఓ ఫౌల్ట్రీ వద్ద చెట్లను ఇలా నరికేశారు.

పంచాయతీలో అవినీతిపై విచారణ

- తడ్కపల్లిలో రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు
- పది రోజుల్లో నివేదిక: ఈఓపీఆర్డీ



విచారణ చేస్తున్న ఈఓపీఆర్డీ

సిద్దిపేటఅర్బన్: మండలంలోని తడ్కపల్లి పంచాయతీలో సర్పంచ్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ ఇటీవల పలువురు వార్డు సభ్యులు ఎంపీడీఓకు చేసిన ఫిర్యాదుపై మంగళవారం అధికారులు స్పందించారు. ఈఓపీఆర్డీ వేధవతి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో విచారణ చేపట్టారు. ప్రధానంగా గ్రామంలో లేఅవుట్లకు అనుమతి ఇవ్వకుండా సర్పంచ్ డబ్బులు తీసుకుని లేఅవుట్లను ప్రోత్సహిస్తున్నారని ఫిర్యాదులో పలువురు సభ్యులు ఆరోపించారు. పంచాయతీ పరిధిలోని చెట్లను కొట్టి, పాత బావి మోటార్లను, పైప్‌లైన్‌లను అమ్ముకున్నారని, వచ్చిన డబ్బుల లెక్క పంచాయతీకి చూపడం లేదని అన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ పనుల్లో నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు ఒక్కో ఇంటి నుంచి రూ. వెయ్యి వసూలు చేశారని, మహిళలకు గ్యాస్ పంపిణీకి రూ. 2,700 చొప్పున వసూలు చేశారనే ఆరోపణలున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వాటన్నింటికి పాలకవర్గ తీర్మానాలు లేకుండానే వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి రికార్డులు చూపారన్న ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టారు. గ్రామ పంచాయతీలోని రికార్డులను ఈఓపీఆర్డీ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈఓపీఆర్డీ వేదవతి మాట్లాడుతూ ఎంపీడీఓ ఆదేశాలతో పంచాయతీలో సర్పంచ్ అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టినట్లు తెలిపారు. లేఅవుట్ల విషయంలో పంచాయతీ నుంచి ఎలాంటి అనుమతి ఇవ్వలేదన్నారు. డబ్బుల వసూలుపై పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు వివరించారు. రికార్డులను పరిశీలించి పది రోజుల్లో ఎంపీడీఓకు నివేదిక ఇస్తామని ఈఓపీఆర్డీ తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ హేమలత, సర్పంచ్ బాల్‌నర్సయ్య, గ్రామ నాయకులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

పాపన్న ఆశయాలు సాధిద్దాం



చేర్యాల(సిద్దిపేట): సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషిచేయాలని సర్వాయి పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్యం నర్సింహులుగౌడ్ అన్నారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి, పెదరాజుపేట, నాగపురి గ్రామాల్లో మండలాధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌తో 367వ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు సోమయ్య, రాములు, కనకయ్య, చంద్రయ్య, శ్రీనివాస్, మల్లయ్య, బాలయ్య, సత్యనారాయణ, యాదగిరి, గురువయ్య, దుర్గయ్య, రమేశ్ పాల్గొన్నారు.

నేడు రైతు సంఘాల సమాఖ్య సమావేశం

సిద్దిపేటప్రశాంత్‌నగర్:

రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య సమావేశాన్ని నూతన వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి హన్మంతరెడ్డి హాజరవుతారని తెలిపారు. సమావేశంలో రైతుల సమస్యలు, గ్రామకమిటీల నిర్మాణం తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

నీటి సమస్య పరిష్కరిస్తాం

సిద్దిపేట జోన్: విలీన వార్డుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చైర్మన్ రాజనర్సు పేర్కొన్నారు. ప్రశాంత్‌నగర్ 28వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మి రాజుతో కలిసి పర్యటించారు. 'మిషన్' పనుల్లో జాప్యంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఆపరేషన్‌కు ఆర్థికసాయం

సిద్దిపేటప్రశాంత్‌నగర్: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రూ. రెండువేల ఆర్థికసాయాన్ని అందించారు. క్లబ్ ప్రతినిధులు రత్నాకర్, శివకుమార్, నవీన్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

Zone Guide

విశ్వకర్మ జనసేన ఉపాధ్యక్షుడిగా రవీంద్రాచారి

బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణ విశ్వకర్మ జనసేన జిల్లా ఉపాధ్యక్షుడిగా రేవోజు రవీంద్రాచారిని నియమిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సంస్థ కార్యకలాపాలను విస్తరించేందుకు కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

విద్యుత్ బిల్లు వసూలు క్యాంప్

నంగునూరు(సిద్దిపేట): ఖానాపూర్, నర్మేట, సిద్దన్నపేట, పాలమాకుల, రాంపూర్ గ్రామాల్లో బుధవారం విద్యుత్ బిల్లుల వసూల్ క్యాంపు నిర్వహిస్తామని ఏఈ రియాజ్ అహ్మద్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే క్యాంపులో వినియోగదారులు బిల్లులు చెల్లించాలని సూచించారు.

రేపు మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అమరనాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం పది గంటలకు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా మట్టి విగ్రహాలు అందిస్తామని సమితి అధ్యక్షుడు చీకోటి మధుసూదన్ తెలిపారు. ఆరేళ్లుగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

గెస్ట్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు

నంగునూరు(సిద్దిపేట): నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కిషన్ ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో వృక్షశాస్త్రం బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 26లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీజీలో 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని ప్రకటనలో కోరారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిద్దిపేటకమాన్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి శేషు అన్నారు. మంగళవారం సిద్దిపేట బస్‌డిపో ఎదుట సామూహిక నిరాహార దీక్ష నిర్వహించారు. ఓడీ రద్దు చేయాలని, అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని, లాకౌట్లు ఆపాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు శోభన్, కార్యదర్శి లక్ష్మణ్ సంఘీబావం తెలిపారు.

ఇంటర్వ్యూ

ప్రభాకర్
అంశం: రైతుబజార్ సేవలు
ఎస్టేట్ అధికారి



సాక్షి: రైతు బజారు స్థితిగతులు ఎలా ఉన్నాయి?

అధికారి: సిద్దిపేటలోని రైతు బజారులో అన్ని వర్గాల రైతులకు వ్యాపారం చేసుకునేలా షెడ్లు ఏర్పాటు చేశాం. వసతులు కల్పించాం.

సాక్షి: రైతు బజారుకు నిత్యం వచ్చే వారి సంఖ్య?

అధికారి: రైతుబజారులో మూడువందలకు పైగా రైతులు విక్రయిస్తుండగా రోజూ వేలాది మంది ప్రజలు కొనుగోళ్ల కోసం వస్తారు.

సాక్షి: ఇటీవల వర్షాలకు రైతు బజారులో గుంతలతో ఏర్పడ్డ సమస్యను పరిష్కరించారా?

అధికారి: వర్షాలకు గుంతలు ఏర్పడిన విషయం వాస్తవమే. వాటికి మరమ్మతులు చేస్తున్నాం.

సాక్షి: వర్షాకాలం రైతులకు సరిపడా షెడ్లు అందుబాటులో ఉన్నాయా?

అధికారి: స్థానిక హైస్కూల్ మైదానంలోని విశాలమైన ప్రాంతంలో తాత్కాలికంగా రైతు బజారును ఏర్పాటు చేశాం. భారీ షెడ్లు రైతుల కోసంనిర్మించాం. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

–సిద్దిపేట జోన్

హలో సాక్షి..

దుబ్బాక :9989066762 ,
దుబ్బాక రూరల్ :9966415234 ,
రాయపోల్ :9949062629 ,
మిరుదొడ్డి :9553095902 ,
తొగుట :9441559364

సాక్షి సిద్దిపేట మన దుబ్బాక

బుధవారం । ఆగస్టు । 23 । 2017



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...



మండల పరిధిలోని అంది ప్రాథమిక పాఠశాలకు మధ్యాహ్న భోజన గది లేకపోవడంతో వంట కార్మికులు తిప్పలు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం వండటానికి నిర్వాహకులకు పందిరే దిక్కవుతుంది. వర్షం వస్తే ఇబ్బందులు తప్పడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి వంటగది నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి. –మిరుదొడ్డి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9989066762

వానొస్తే మంచిగుండు

- నియోజకవర్గంలో తీవ్ర వర్షాభావం
- నిండని చెరువులు, కుంటలు
- ఆయకట్టులో సాగని సాగు
- ఆందోళన చెందుతున్న రైతులు

దుబ్బాక:తీవ్ర వర్షాభావం... నిండని చెరువులు కుంటలు... ముందుకు సాగని ఆయకట్టు సాగు... వరుణ దేవుడే దిక్కంటూ ఎక్కని గుడి లేదు. మొక్కని దేవుడు లేడన్న చందంగా తయారైంది అన్నదాతల పరిస్థితి. నియోజక వర్గంలోని రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో తప్పా దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో 1069 చెరువు, కుంటల కింద 42 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. ఖరీఫ్ సీజన్‌లో వాన ల్లేక చెరువులు, కుంటలన్నీ నీళ్ల లేక వట్టిపోయాయి.

దుబ్బాక మండలంలో..

మండల పరిధిలో 368 చెరువు, కుంటలు ఉన్నాయి. వీటి పరిధిలో 15120 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువుల్లో వర్షపు నీరు లేక ఆయకట్టు భూములు బీడు భూములు గానే దర్శనమిస్తున్నాయి. ఆయకట్టు కింద రైతులు పోసుకున్న నారుమళ్ల ముదిరిపోయి చేయి దాటి పోయాయి. దున్నిన పొలాలు ఎండిపోయి రైతుల పెట్టుబడులు మీద పడే పరిస్థితి దాపురించింది. మిషన్ కాకతీయ పథకంలో మండలంలోని 47 చెరువులు, కుంటలను పునరుద్దరించారు. మరో 92 చెరువులు, కుంటల్లో 90 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. 20 చెరువుల పనులు చేయాల్సి ఉంది.



నీరులేక వట్టిపోయిన చెర్వు



ఆయకట్టు కింద ఎండిపోతున్న నారుమడి



రాంసాగర్‌లో భారీగా చేరిన నీరు

మిరుదొడ్డి మండలంలో..

మండల పరిధిలో మొత్తం 201 చెరువులు, కుంటలు ఉన్నాయి. మిషన్ కాకతీయలో 40 చెరువులకు పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. రెండవ విడతలో 41 చెరువులకు 60 శాతం పూర్తయ్యాయి. మూడవ విడత కింద 17 చెరువులకు పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు కాగా ప్రస్తుతం వర్షాభావం కారణంగా పనులు నిలిచిపోయాయి. మొత్తంగా మిషన్ కాకతీయ పునరుద్ధరణ పనులకు 16.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కూడవెల్లి వాగుపై మండల పరిధిలోని అల్వాల, మిరుదొడ్డి, మల్లుపల్లి, కాసులాబాద్, రుద్రారం, మోతె గ్రామాల చెక్ డ్యాంల నిర్మాణాలు మిషన్ కాకతీయలో పూర్తి కావచ్చాయి. మొత్తం మండల పరిధిలో 1700 ఎకరాలు ఉండగా చెరువుల్లో నీరులేని కారణంగా 1200 ఎకరాలు బీడుగా మారుతున్నాయి.

తొగుట మండలంలో..

మండల పరిధిలో 228 చెరువు, కుంటలున్నాయి. కూడవెల్లి వాగుపై 10 చెక్‌డ్యామ్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 12220 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. వానలు లేక మండలంలోని చెరువు, కుంటల్లో 10 శాతం కూడా నీరు చేరలేదు. మిషన్ కాకతీయలో 110 చెరువులకు మరమ్మతు చేశారు. చెరువుల్లో నీటి సౌకర్యం లేక చాలా భూమి బీడుగానే ఉంది.

దౌల్తాబాద్ మండలంలో..

ఉమ్మడి దౌల్తాబాద్ మండలంలో వంద ఎకరాలకు పైగా ఆయకట్టు ఉన్న చెరువులు 20 ఉన్నాయి. వీటి కింద మొత్తం 3,487 ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే వంద ఎకరాలలోపు ఉన్న కుంటలు, చెరువులు 240 ఉండగా.. వాటి కింద 4,922 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇందులో 47 చెరువులను మొదటి విడత మిషన్ కాకతీయ పథకం కింద మరమ్మతు చేపట్టారు. రెండో విడతలో 57 చెరువులకు మరమ్మతు కాగా చాలావరకు పనులు చేపట్టారు. అలాగే ఈ ఏడాది మూడోవిడతగా మరో 9 చెరువులకు మరమ్మతు చేసేందుకు నిధులు మంజూరయ్యాయి.

భూగర్భ జలాలు పెరుగుతాయని..



మా గ్రామంలోని చౌదరి చెరువు గతేడాది పూర్తిగా నిండింది. అయినా చెరువు కింద పంటలు సాగుచేయలేదు. ఈ ఏడాది కూడా నీరు సమృద్ధిగా వచ్చింది. చెరువులో నీరు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెరిగి బోరుబావులు బాగా నీరుపోస్తాయి. కాని ఇప్పుడు ఆపరిస్థితి లేదు. – కాస నర్సింలు, రైతు, వడ్డేపల్లి, రాయపోలు

వర్షాలు లేక.. సాగు సాగక



వర్షాలు లేక చెరువుల్లో నీరు వచ్చి చేరలేదు. చెరువుల్లో నీరు లేక ఆయకట్టు పొలాలు సాగుకు నోచుకోవడం లేదు. దీంతో పొలాలన్నీ బీడుగా మారుతున్నాయి. చెరువుల్లో నీరు లేక నా పొలం బీడుగా మారింది. ఆయకట్టు భూముల్లో ఉన్న బోరుబావుల కింద పంటలు మాత్రం సాగవుతున్నాయి.
– మంతూరు శ్రీశైలం, రైతు, మల్లుపల్లి, మిరుదొడ్డి

న్యూస్ బాక్స్

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

తొగుట(దుబ్బాక): ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ రాజిరెడ్డి సూచించారు. మండలంలోని వెంకట్రావుపేటలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను మంగళవారం సర్పంచ్ జీడిపల్లి అంజమ్మ ప్రతాప్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రావుపేటలో సుమారు 7వందల కుటుంబాలు ఉన్నాయని, అందులో ఇప్పటికే 210 కుటుంబాలకు మరుగుదొడ్లు నిర్మించామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, ఈజీఎస్ ఏపీఎం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల అందజేత

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని అందె గ్రామంలో ఐహెచ్‌హెచ్ఎల్ కింద మరుగుదొడ్లు నిర్మించిన లబ్ధిదారులకు మంగళవారం సర్పంచ్ బుర్ర లింగం గౌడ్ నేతృత్వంలో చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జక్కిరెడ్డి సోమేశ్వర్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు

పీఆర్సీ వెంటనే ఇవ్వాలి

దుబ్బాక:ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం దుబ్బాక డిపో ఎదుట కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈయూ డిపో కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2017 ఏప్రిల్ నెల నుంచి పెంచాల్సిన పీఆర్సీని వెంటనే ఇవ్వాలని, లేకపోతే ఐఆర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కిలో మీటర్లు పెంచడంతో కండక్టర్లు, డ్రైవర్లపై అదనపు భారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ఓడీ విధానం, అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, టైర్ గ్రూపింగ్ సెక్షన్ లాకౌట్ వెంటనే ఎత్తివేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు తిరుపతిరెడ్డి, గోపాల్, కోదారి రమేశ్, అనంతరావు, సత్యం, పోగుల అనిల్ కుమార్, లింగం, వెంకటయ్య, నర్సింలు, శ్రీకాంత్, శ్రీనివాస్, నాంపల్లి, రాజయ్య, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు

నాటిన మొక్కలను సంరక్షించాలి

రాయపోలు(దుబ్బాక):హరితహారం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని దౌల్తాబాద్ ఎస్ఐ స్వామి, ఎంపీపీ మంగమ్మ, జెడ్పీటీసీ వీరమణి అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని చెట్ల నర్సంపల్లిలో మంగళవారం మొక్కలు నాటారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి

దుబ్బాక:నిరంతర విద్యార్థులకు చిన్ననాటి నుంచే ఆంగ్లంలో ప్రావీణ్యం ఉంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని సీఐ నిరంజన్ తెలిపారు. మంగళవారం దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన ఎస్ఆర్‌ఐ శ్రీరాం ప్రతాప్ సౌజన్యంతో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ కేంద్రాన్ని సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు ఉండదని పట్టణ ప్రాంతాల ప్రజల అభిప్రాయమని, ఈ అభిప్రాయాన్ని పటా పంచలు చేస్తూ నేడు ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో గ్రామీణులే అధికంగా ఉన్నారని గుర్తు చేశారు. ఎస్ఆర్ఐ సౌజన్యంతో స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, పాఠశాల హెచ్ఎం పుష్పవేణి, ఎస్ఎంసీ చైర్మన్ పర్శ రవీందర్, ట్యూటర్ ఏఆర్ గౌడ్, ఎన్ఆర్ఐ ప్రతాప్ తండ్రి శ్రీరాం తిలక్, మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్‌మియా పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సీఐ నిరంజన్

లోకల్ వాయిస్

వీధి దీపాలు లేక తిప్పలు



మిరుదొడ్డి(దుబ్బాక):వీధి దీపాలు లేక దళిత కాలనీలో అంధకారం నెలకొంది, కరెంటు స్తంభాలకు వీధి దీపాలు కాలిపోయి రోజులు గడుస్తున్నా ఎవ్వరూ కూడా పట్టించుకోవడం లేదు. వీధి దీపాలు లేక రాత్రిపూట బయటకు వెళ్లలేక పోతున్నాం. సంబంధిత అధికారులు పట్టించుకొని వీధి దీపాలు ఏర్పాటు చేయాలి. –ధర్మారం పెద్ద బాబు, గ్రామస్తుడు, మిరుదొడ్డి

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయక (శ్రీనివాస11.00,2.00,6.009.00
గజ్వేల్:జయ జానకి నాయక 11.00,2.00,6.0,9.0 -సంతోష్
గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00 నేనేరాజు నేనే మంత్రి(యాదగిరి)

కుక్కలు ఉన్నాయి జాగ్రత్త



మిరుదొడ్డి(దుబ్బాక):మండల కేంద్రమైన మిరుదొడ్డిలో కుక్కల బెడద ఎక్కువైంది. రోడ్ల వెంట విచ్చల విడిగా సంచరిస్తున్నాయి. దారిన పోయే వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కుక్కల స్వైర్య విహారానికి అధికారులు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారు. -మిరుదొడ్డి

Zone Guide

నేడు, రేపు ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

దుబ్బాక:2017–18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం అర్హులైన ఎస్సీ లబ్ధిదారులకు ఈ నెల 23, 24న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మణ్‌రావు తెలిపారు. దుబ్బాక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 23న నిర్వహించే ఇంటర్వ్యూలకు ఎస్‌బీఐ (దుబ్బాక), ఏపీజీవీబీ(దుబ్బాక), ఆంధ్రబ్యాంకు(దుబ్బాక), డీసీసీబీ బ్యాంకుల పరిధిలోని గ్రామాల ఎస్సీ లబ్ధిదారులకు, ఈ నెల 24న ఏపీజీవీబీ(చిట్టాపూర్). ఏపీజీవీబీ(పెద్ద నిజాంపేట), ఎస్‌బీఐ(చీకోడు), ఆంధ్రబ్యాంకు (తిమ్మాపూర్) బ్యాంకుల పరిధిలోని గ్రామాల ఎస్సీ లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ లబ్ధిదారులు ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో హాజరు కావాలని ఆయన కోరారు.

'నైట్‌షెడ్'ను త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే రామలింగారెడ్డి



నైట్ షెడ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక:నియోజకవర్గ కేంద్రంలోని దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికొచ్చే రోగుల సహాయకుల కోసమే నైట్ షెడ్(రాత్రి విడిది)ను నిర్మిస్తున్నామని రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తెలిపారు. మంగళవారం దుబ్బాక సామాజిక ఆరోగ్యం కేంద్ర ఆవరణలో నిర్మిస్తోన్న నైట్ షెడ్, పట్టణ కేంద్రంలో వేస్తున్న సీసీ రోడ్లు, పేదల కోసం నిర్మిస్తోన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. దూర ప్రాంతాల నుంచి రోగుల సహాయకుల కోసం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాత్రి విడిది భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. నైట్ షెడ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే సూచించారు. సులువైన రాకపోకలకు సీసీ రోడ్లు పట్టణ ప్రజలు సులువుగా రాకపోకలు జరపడానికే ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు పేదలకు వరంప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గంలో నిర్మిస్తోన్న డబుల్ బెడ్రూం ఇళ్లు పేదలకు వరమని ఎమ్మెల్యే అన్నారు. అర్హులైన పేదలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండవెల్లి ఎల్లారెడ్డి, నాయకులు ఆస స్వామి, రొట్టె రమేశ్, ఇల్లెందుల శ్రీనివాస్, ఇస్తారిగల్ల స్వామి ఉన్నారు.

న్యూస్ బాక్స్

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

తొగుట(దుబ్బాక):ఉద్యోగుల భవిష్యత్‌కు విఘాతంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గుడికందుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని లక్షా 12వేల మంది ఉద్యోగలు పాలిట గుదిబండగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి సీపీఎస్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మహిళా ప్రతినిధులు అంజలి, ఫాతిమా, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాములు, మధుసూధన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,లింగమూర్తి, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, నాయకులు లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్, సతీష్, నాగేందర్, నర్సింలు, మహేందర్, శ్రీకాంత్, రమేష్, చంద్రమోహన్, శ్రీనివాస చారి, రాములు పాల్గొన్నారు.

శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

రాయపోలు(దుబ్బాక):వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని దౌల్తాబాద్ ఎస్‌ఐ మన్నె స్వామి సూచించారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులతో మంగళవారం పోలీసుస్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో నవరాత్రోత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యుల తమ పేర్లను పోలీసుస్టేషన్‌లో నమోదు చేయించాలని సూచించారు. ఎటువంటి తగాదాలు లేకుండా ఉత్సవాలు జరుపుకోవాలని, నిమజ్జనాలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ బిక్యానాయక్, సిబ్బంది ఉన్నారు.

నేడు కూరగాయల సంత

దుబ్బాకరూరల్(దుబ్బాక):మండలంలోని భూంపల్లి ఎక్స్ రోడ్డుపై ప్రతి బుధవారం కూరగాయల సంత నిర్వహిస్తారు. ఈ సంతకు మండలంలోని ప్రజలే కాకుండా ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు వచ్చి కూరగాయలను క్రయవిక్రయాలు చేస్తారు.

నాయీబ్రాహ్మణ సంఘాల బలోపేతానికి కృషి



దుబ్బాక:మండలంలో నాయీబ్రాహ్మణ సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు సంఘం మండల ఇన్‌చార్జి భూంపల్లి సాయిలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని రఘోత్తంపల్లి, గోసాన్‌పల్లి, ఆకారం, బొప్పాపూర్, ఎనగుర్తి గ్రామాల నాయీబ్రహ్మణ సంఘాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ. లక్ష వరకు విలువ చేసే వృత్తి పనిముట్లు అందిస్తామని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలతో నాయీబ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. నాయీబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 45 సంవత్సరాలు నిండిన నాయీ బ్రాహ్మణులకు వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్షులు జనగామ ప్రవీణ్ కుమార్ నాయి, మంగళరాపు శ్రీనివాస్ నాయి, మంగళరాపు మారుతి నాయి, మంగళి బొందయ్య నాయీ, సాల్వాజీ చిన్న నర్సింలు నాయీ, మంగళి నరేశ్, శ్రీకాంత్, తిరుపతి, దేవరాజు, నరేశ్, భాను తదితరులు పాల్గొన్నారు.

2019లో బీజేపీదే అధికారం

బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్



తొగుట(దుబ్బాక):తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాన్గల్ శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జరిగిన ఉద్యమ సమయంలో ఆంధ్రాద్రాపాలకులు తెలంగాణ విమోచన దినాన్ని నిర్వహించడం లేదని టీఆర్ఎస్ విమర్శించిన విషయాన్ని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే విమోచన దినాన్ని విస్మరించింన చరిత్ర టీఆర్ఎస్‌దే నన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచేవిధంగా వ్యవహరిస్తోందన్నారు. గతంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బీదర్ జిల్లాలో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్నా సంగతిని టీఆర్ఎస్ నాయకులు విస్మరించరా అని నిలదీశారు. ఎంఐఎం చేతిలో సీఎం కేసీఆర్ కీలుబొమ్మలా మారిపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అములు చేయకుండా నిర్లక్షంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఉద్యోగాల నియామకం చేపట్టకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటుందని మండిపడ్డారు. కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, మిరుదొడ్డి సర్పంచ్ మద్దెల రోశయ్య, మండల మోర్చా అధ్యక్షుడు అల్లిమల్లి పరశురాములు, బీజేపీ మండల అధ్యక్షుడు మాదవరెడ్డి గారి హన్మంతరెడ్డి, నాయకులు రాజయ్య, బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



అఖిల్‌హుస్సేన్

అంశం :వ్యవసాయం

ఏఈఓ, మిరుదొడ్డి

సాక్షి: వరిసాగుకు సమగ్రమైన పోషకాలు అందించాలంటే రైతులు ఎటువంటి సూచనలు నాటించాలి?

అధికారి: వరి సాగుకు భూసార పరిరక్షణకు రసాయన ఎరువులు మోతాదులో వాడుకుంటూ, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు ఎక్కువగా వేసుకోవాలి.

సాక్షి: ఏ ఎరువుల ద్వారా నత్రజనిని ఆదా చేసుకోవచ్చు?

అధికారి: వరి మాగాణుల్లో పచ్చిరొట్ట పైరులను ఏపుగా పెంచుకుని పొలం మొత్తం కలిపి దున్నుకోవాలి. పచ్చి రొట్టకు అవసరమైన జీలుగ, పెసర, జనుము, పిల్లిపెసర, అపరాలను పచ్చి రొట్టగా సాగు చేసుకోవచ్చు. దీనిద్వారా పంటల సాగుకు 25 శాతం వరకు నత్రజనిని ఆదా చేసుకోవచ్చు.

సాక్షి: పచ్చి రొట్టలతో వరి సాగుకు ఏవిధంగా లాభం చేకూరుతుంది?

అధికారి: వరి పొలాల్లో పచ్చి రొట్టను కలియదున్నడం వల్ల భూ సారం పెరుగుతుంది. ఫలితంగా పంటల దిగుబడి పెరిగి రైతులకు లాభం చేకూరుతుంది.

సాక్షి: వరి పైరులకు నత్రజని లభించాలంటే ఏం చేయాలి?

అధికారి: నీలి ఆకుపచ్చ శైవలాలను పొడి చేసుకోవాలి. వరి నాటిన 10 రోజుల వ్యవధిలో నీరు చిలిన వరి పొలంలో ఎకరానికి 4 కిలోల నాచు పొడిని ఇసుకను కలిపి చల్లుకోవాలి.

సాక్షి: నీటి యాజమాన్యం ఏవిధంగా చేపట్టాలి?

అధికారి: చిరు పొట్టదశ నుంచి గింజ గట్టి పడేవరకు సుమారు 5 సెం. మీ. లోతు వరకు నీరు ఉండేలా చూసుకోవాలి. కోతకు 10 రోజుల ముందు నీటి తడులు ఆపివేసి పొలమంతా నీటి తడి లేకుండా చూసుకోవాలి.

సాక్షి: వరి కోసే విధానంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి?

అధికారి: వరిలో కోతకు పూత దశ నుంచి సుమారు 32 రోజుల వ్యవధి తీసుకుంటుంది. ఈ దశలో వడ్ల గింజల్లో సుమారు 18 నుంచి 24 వరకు తేమ శాతం ఉంటుంది. 80 శాతం గింజలు పక్వానికి వచ్చిన తర్వాత కాండం పచ్చగా ఉన్నప్పుడే కోతలు ప్రారంభించాలి.

-మిరుదొడ్డి





నగర పంచాయతీ పరిధిలోని 17వ వార్డు పిడిచెడ్ రోడ్డు అన్నపూర్ణ రైస్‌మిల్ సమీపంలో మధురానగర్‌లో మురుగు కాల్వపై ఉన్న స్లాబు కూలిపోయింది. దీంతో ఆ దారిగుండా వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నగర పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాల్వపై కూలిపోయిన చోట నూతన నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు. –గజ్వేల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010144459

ఈ ఏడాది సాగు సాగేనా?

- చుక్కనీరు లేని చెర్వులు.. ఎండుతున్న పంటలు
- రైతుల్లో ఆందోళన
- గజ్వేల్ నియోజకవర్గంలో పరిస్థితి

గజ్వేల్ : నియోజకవర్గంలో చెరువులు, కుంటలు వెల వెలబోతున్నాయి. వర్షాలు సరిగా పడకపోవడంతో చెరువులు,కుంటల్లో నీరు చేరలేదు. ఫలితంగా పంటలు ఎండిపోతున్నాయి. అందిన కాడికి అప్పులు చేసి పంట పడిద్దామంటే వాన దేవుడు జాడ లేకుండా పోయాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రోజుల్లో కూడా భారీ వర్షాలు రాకపోతే ఈఏడాది వ్యవసాయం భారమవుతుందని రైతన్నలు వాపోతున్నారు. మంగళవారం గజ్వేల్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటల పరిస్థితిపై 'సాక్షి' క్షేత్రస్థాయి పరిశీలన చేసింది...

గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్, కొండపాక, ములుగు, మర్కూక్, వర్గల్, జగదేవ్‌పూర్ మండలాల్లో 768 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఇందులో ఇప్పటి వరకు కురిసిన వర్షాలకు 336చెరువులు, 25శాతం, 313 చెరువులు 25నుంచి 50శాతం, 82చెరువులు 50–75శాతం, 33 చెరువులు 75–90శాతం మాత్రమే నిండగా.. నాలుగు చెరువులు మాత్రం పూర్తి స్థాయిలో నిండాయని ఇరిగేషన్ శాఖా అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో వ్యవసాయానికి ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా చెరువులు, కుంటలే ఆధారం. చెరువుల్లో నీటిమట్టం పడిపోతే యథాతథంగా బోరు బావుల్లో నీరు గణనీయంగా తగ్గిపోయి వ్యవసాయానికి గడ్డుర్జులు సంక్రమించే ప్రమాదముండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.



జగదేవ్‌పూర్:నీరులేని రాచకట్ట జలాశయం

వర్గల్ మండలంలో...

మండలంలో 13 పెద్ద చెరువులు, 122 చిన్న చెరువులు, కుంటలున్నాయి. 4వేల ఆయకట్టు ఉండగా... చెరువుల్లో నీరు లేకపోవడంతో నిస్తేజంగా మారాయి. కాల్వలు, చెరువుల్లో నీరులేక రబీ సాగుకు ఆశలు గల్లంతయినట్లే. చెరువుల్లో నీరు లేకపోవడంతో ఈ ప్రభావం బోరుబావులపై పడి... వాటిలో నీటి నిల్వలు తగ్గుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మీనాజీపేట రాయిని చెరువు, వేలూరు రంగం చెరువులో కొంతవరకు నీటి నిల్వలు కనిపిస్తున్నాయి.

జగదేవ్‌పూర్ మండలంలో...

మండలంలోని తీగుల్ గ్రామంలో రాచకట్ట జలాశయంలో నేటికి వర్షం నీరు రాక వెలవెలబోతుంది. గతేడాది వర్షాలు సమృద్ధిగా ఉండడంతో ఇప్పటికి 40 శాతం వర్షం నీరు వచ్చి చేరింది. ఈ ఏడాది వర్షాలు సరిగా లేకపోవడం వల్ల నేటికి 20 శాతం నీరు కూడా రాలేదు. రాచకట్టపై ఆశలు పెట్టుకున్నా రైతుల ఆశలు అడియాశలుగానే మిగిలిపోతున్నాయి. చెరువు నిండితే భూగర్భజాలలు నిండుతాయని రైతులు వరి పంటలు సాగు చేసుకున్నారు. 1560 ఎకరాలకు సాగు నీరు అందించే రాచకట్ట నేటికి ఒక్క ఎకరానికి కూడా నీరు అందించింది లేదు.



కొండపాక: నల్లచెర్వులో మోస్తారుగా నీరు

కొండపాక మండలంలో...

కొండపాక మండలంలో 148 చెరువులు కుంటలు ఉన్నాయి. పోయిన ఏడాది వర్షాలు సంమృద్ధిగా కురవడంతో ఈ సమయం వరకు చెరువులు కుంటలు నిండి అలుగు పారాయి. కానీ ఈ ఏడాది మాత్రం వర్షాలు కురవక పోవడంతో ఏ ఒక్క చెరువుల్లో 50 శాతం కూడా నీరు చేరలేదు. కోనాయిపల్లి, మాత్‌పల్లి గ్రామాల్లోని చెరువుల్లో 10 శాతం కూడా నీరు చేరలేదు. భూగర్భ జలాలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి.

చెరువు నిండకపోతే కష్టమే



రాచకట్ట జలాశయం నిండకపోతే ఆయకట్టు కింద వేసిన వరి పంటలకు చాలా కష్టంగా ఉంటుంది. అలాగే బోరు బావుల్లో నీటి శాతం తగ్గుతుంది. మొక్కజొన్న, పత్తి పంటలకు కూడా కష్టమే. పోయినసరి ఇప్పటికి చాలా నీరు వచ్చింది. ఈ సారి వానలు లేవు. నీరు లేదు. చెరువుపై ఆధారంతో వరినాట్లు ఇంకా వేస్తున్నే ఉన్నారు.

–రైతు చంద్రం, తీగుల్, జగదేవ్‌పూర్

వర్షాలు పడక పోతే ఆగమే



వానలు కురుస్తాయన్న నమ్మకంతో వరి సాగు చేశాం. వర్షాలు పడి కార్తెలు దాటిపోతుండటంతో వర్షాలు కురుస్తాయో లేదోనని భయమైతంది. మా ఊరి చెరువుల్లో సుమారు 30 శాతం కూడా నీరు చేరలేదు. రోజు రోజుకు భూగర్భజలాలు పడిపోతున్నాయి. దీంతో వరి పంటలు చేతి కందే నమ్మకం పోతుంది. పెట్టిన పెట్టుబడులు మీద పడేటట్టుంది.

– భూమాగౌడ్ రైతు, సిర్సనగండ్ల. కొండపాక

న్యూస్ బాక్స్

తక్షణమే రైతు రుణమాఫీ చేయాలి

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు తడక జగదీశ్వర్ గుప్తా



జగదేవ్‌పూర్(గజ్వేల్):రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీని వెంటనే చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు తడక జగదీశ్వర్ అన్నారు. మంగళవారం ఆయన జగదేవ్‌పూర్‌లో మాట్లాడుతూ టీఆర్‌ఎస్ అధికారంలోకి రాక ముందు రైతు రాజ్యం అని చెప్పి నేడు అధికారంలోకి రాగానే రైతులను విస్మరిస్తుందని ఆరోపించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి చేయడం లేదని విమర్శించారు. తన సొంత నియోజవర్గంలోని 400 మందికి రుణమాఫీ కాక బ్యాంకు అధికారులు నోటీస్‌లు పంపించారని ఆరోపించారు. నాలుగో విడత రుణమాఫీ కాకపోవడం మూలంగా ఎంతో మంది రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నోటీస్‌లు పంపిన రైతుల రుణమాఫీలను వెంటనే చేయాలని, లేకపోతే ఆందోళన చేస్తామని చెప్పారు.

ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



గజ్వేల్‌రూరల్ : ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ, ఉపాధి శిక్షణలను గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్(ఈజీఎంఎం) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మధుకర్ బాబు పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం సందర్శించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈజీఎంఎం ఎస్‌ఎంఎం కార్తీకేయ, సీడీఈఎస్ ప్రెసిడెంట్ ఠాకూర్, అమర్‌దీప్‌సింగ్, ప్రాజెక్ట్ హెడ్ ప్రశాంత్, సిబ్బంది శ్రీరాములు, పరశురాములు, రవి, అంజద్, పాష, స్వాతి ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

సీపీఎస్‌ను రద్దు చేయాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్):సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులంతా సామూహిక సెలవులు ప్రకటిస్తున్నామని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మల్లికార్జున్, రాజు తెలిపారు. మంగళవారం మండల కార్యాలయం ముందు సామూహిక సెలవులకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, శంకర్, బాలనారాయణ, రాంచంద్రం, రవి పాల్గొన్నారు.

సిఫార్సులను వెంటనే అమలు చేయాలి

గజ్వేల్‌రూరల్ : యూజీసీ వేతనాలు పొందే డిగ్రీ, యూనివర్సిటీల అధ్యాపకులకు ప్రభుత్వం 7వ వేతన సంఘం సిఫార్సులు వెంటనే అమలు చేయాలని గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి ఏఐఎఫ్‌యూసీటీవో ఆధ్వర్యంలో ఆగస్టు 22ను బ్లాక్‌డేగా పరిగణించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 7వ వేతన సంఘం సిఫార్సులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేసినప్పటికీ యూజీసీ వేతనాలు పొందే డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, యూనివర్సిటీల అధ్యాపకులకు రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా అమలు చేయకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రుణమాఫీ చేయాలి



జగదేవ్‌పూర్(గజ్వేల్):నా పేరు లింగం.. మాది తీగుల్ గ్రామం. నాకున్న భూమి మీద ప్రజ్ఞాపూర్‌లో గత రెండేళ్ల క్రితం క్రాప్ లోన్ తీసుకున్నా. గతేడాది బ్యాంకులో రీషెడ్యూల్ చేసుకున్నా. రుణమాఫీ కాలేదు. బ్యాంకు వాళ్లను అడిగితే అయితది కాని కొన్ని రోజులు బ్యాంకుల చుట్టూ తిప్పుకున్నారు. ఇప్పుడేమో డబ్బులు కట్టాలని నోటీస్‌లు పంప్రించ్రు. 80 వేలకు లక్ష 20 వేలు అయింది. కరువు కాలంలో ఎక్కడి నుంచి తెచ్చి కట్టలేమో.

–రైతు లింగం, తీగుల్



మన గజ్వేల్

సాక్షి సిద్దిపేట

బుధవారం | ఆగస్టు | 23 | 2017

వెండితెర



దుబ్బాక:జయ జానకి నాయకి (శ్రీనివాస11.00,2.00,6.009.00

గజ్వేల్:(సంతోష్)

జయ జానకి నాయకి

11.00,2.00, 6.00, 9.00

గజ్వేల్: 11.00,2.00,6.00, 9.00

నేనేరాజు నేనే మంత్రి (యాదగిరి)

న్యూస్ బాక్స్

'మాదాటి' సేవలు మరువలేనివి



గజ్వేల్‌రూరల్ : మాజీ ఎమ్మెల్సీ మాదాటి రంగారెడ్డి గజ్వేల్ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ శ్రేణులు కొనియాడారు. మాదాటి రంగారెడ్డి 9వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేను గెలిపించి గజ్వేల్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి చాడ రామ రాజుశర్మ, ఎస్సీసెల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాలెంక నర్సింలు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కప్పర భాను ప్రకాష్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుంటుక మల్లేశం, జిల్లా నాయకులు బాలకృష్ణారెడ్డి, ఇక్బాల్, నర్సింహచారి, నరేందర్‌రెడ్డి, గుంటుక శ్రీను, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

'సామూహిక సెలవు'ను విజయవంతం చేయాలి

గజ్వేల్‌రూరల్ : సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న చేపడుతున్న సామూహిక సెలవును విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ అతిథిగృహంలో 'సామూహిక సెలవు'కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సీపీఎస్ విధానం వల్ల ప్రభుత్వ ఉద్యోగులకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, శ్రీనివాస్, నాగరాజు, జైపాల్, దిలీప్, సాగర్, శ్రీపాల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లికార్జున్ ఉన్నారు.

కుక్కలు ఉన్నాయి జాగ్రత్త



కొండపాక(గజ్వేల్): మంగోల్‌లో రోజురోజుకు ఊర కుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. వీటితో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చిన గొర్రెలపై దాడి చేయగా సుమారు 8 మృతి చెందాయి.అలాగే 6 లేగదూడలపై దాడిచేసి గాయపర్చాయి. మంగోల్ గ్రామానికి సుమారు 2 కిలో మీటర్ల దూరంలో ఉన్న కుకునూరుపల్లిలో పశువుల మాంసాన్ని విక్రయిస్తూ వాటి కళేభరాలను రోడ్ల వెంట పడేస్తుంటారు. దీంతో పాటు కోళ్ల ఫారాల్లో చనిపోయిన కోళ్లను ఇష్టారీతిగా రోడ్ల పక్కన పడేయడంతో వీటి మాంసాన్ని తిన్న కుక్కలు గొర్రెలపై, లేగ దూడలపై దాడులకు పాల్పడుతున్నాయి.మనుషులపై దాడిచేసి ఆస్పత్రుల పాలు చేస్తున్నాయి. అధికారులు వీటి బెడదను తొలగించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

–కొండపాక

ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతర కృషి

ములుగు(గజ్వేల్):ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందని పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు యం.ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ములుగు కేఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు యం.ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన మఖ్యతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్టీయూ సంఘం ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి పంచాయత్ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అనంతరం సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కె. నరెందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 వేల సభ్యత్వంతో కూడిన అతిపెద్ద సంఘం పీఆర్టీయూ అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్‌గౌడ్, పీఆర్టీయూ మండల శాఖ ప్రధానకార్యదర్శి నర్సింహారెడ్డి, రాష్ట్ర బాధ్యులు భాస్కర్‌రెడ్డి, రగోత్తంరెడ్డి, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి మెదక్ జిల్లా రోటరీక్లబ్ చైర్మన్ కె. మురళీధర్‌రెడ్డి, జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షు డు కొన్యాల బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నగదు పురస్కారాలు అందజేస్తున్న నెట్‌బాల్ అసోసియేషన్, పీఆర్టీయూ ప్రతినిధులు

విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు..

2016–17లో 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన ములుగు, మర్కూక్ మండలాలకు చెందిన 12 ఉన్నత పాఠశాలల 24 మంది విద్యార్థులకు సమావేశంలో నగదు పురస్కారాలు అందజేశారు. జిల్లా నెట్‌బాల్ అసోసియన్ అధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డి, పీఆర్టీయూ సంఘం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రథమ స్థానంలో గ్రేడ్‌ను సాధించిన 12 మంది విద్యార్థులకు రూ. 1000, ద్వితీయా స్థానంలో గ్రేడ్‌ను సాధించిన మరో 12 మంది విద్యార్థులకు రూ.500 చొప్పున నగదు అందజేశారు.

పీఆర్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక..

సమావేశంలో పీఆర్టీయూ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె. సిద్దిరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పి. శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా పి. నర్సింహారెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా సీహెచ్ పద్మలత, కార్యదర్శిగా ఎం. రమేష్, మహిళా కార్యదర్శిగా ఎస్.ప్రీతిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

టీకాలు తప్పకుండా వేయించాలి

గజ్వేల్‌రూరల్ : 09నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికి రుబెల్లా వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయించాలని మెడికల్ ఆఫీసర్ సయ్యద్ జహీరొద్దీన్ పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్రీయ బాలసంస్థ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు టీకాలు వేశారు. కార్యక్రమంలో శ్రీగిరిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిసక్సేనా,హెచ్‌ఈవేణుగోపాల్ ఉన్నారు.

కొండపాక(గజ్వల్):చిన్న పిల్లల వయస్సలో వచ్చే ప్రాణాంతకర వ్యాధుల నివారణకు మిజిల్స్, రుబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని డబ్లుహెచ్‌ఓ కన్సల్‌టెంట్ నర్సింలు తల్లిదండ్రులను కోరారు. కుకునూరుపల్లి ప్రభుత్వ ఆస్పత్రి పరిధిలోని వివిధ గ్రామాల పాఠశాలల్లో 4వ రోజైన మంగళవారం టీకాలు వేసే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు కృష్ణారావు, హెచ్‌ఈఓ లింగమూర్తి , ఏన్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎస్జీఎఫ్ క్రీడలు ప్రారంభం

జగదేవ్‌పూర్(గజ్వేల్):స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో బుధవారం ప్రారంభం అవుతాయని ఎంఈఓ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు గొల్లపల్లి పాఠశాలలో క్రీడలు జరుగుతాయని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. బుధవారం బాలికలు, గురువారం బాలురలకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో ప్రతిభా చాటిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో క్రీడలకు ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

గజ్వేల్‌రూరల్ : టీఎస్ ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో ఎంప్లాయీస్ యూనియన్(ఈయూ) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం జీపీపీ డిపో ఎదుట సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ప్రైవేట్ బస్సుల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అద్దె బస్సులను రద్దు చేసి వాటి స్థానంలో సంస్థ బస్సులను నడపాలని, అన్ని క్యాటగిరీలలో ఖాళీలను రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయాలన్నారు. ఓడీ విధానాన్ని రద్దు చేసి అర్హతగల కార్మికులకు పదోన్నతులు కల్పించాలని, ప్రతి కార్మికుడికి 3నెలల సెలవులు ఇవ్వాలని కోరారు. సకల జనుల సమ్మె కాలాన్ని వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తదితర డిమాండ్లను పరిష్కరించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.కార్యక్రమంలో జీపీపీ డిపో ఈయూ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి పీవీబీ రెడ్డి, నాయకులు కేడీరెడ్డి, రాజయ్య, సత్తయ్య, గణేష్, శ్యామయ్య తదితరులున్నారు.

Zone Guide

క్రీడాకారుల ఎంపిక

గజ్వేల్‌రూరల్ : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో వివిధ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని మండల విద్యాధికారి సునీత తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అండర్–14, అండర్–17 విభాగంలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలలో బాలురకు, 24న అండర్–14, అండర్–17 విభాగంలో బాలికల విభాగంలో ఎంపికలు జరుగుతాయన్నారు. అండర్–14 విభాగంలో క్రీడాకారులు 1–01– 2004కు ముందు జన్మించి... ప్రస్తుతం 6, 7, 8 తరగతులు చదువుతుండాలని, అండర్–17 విభాగంలో 1–01–2001 తర్వాత జన్మించి 9, 10 తరగతులు చదువుతుండాలన్నారు. అదే విధంగా కబడ్డీలో అండర్–14కు బాలురు 51కిలోలు, బాలికలు 48కిలోలు, అండర్–17కు బాలురు 57కిలోలు, బాలికలు 52కిలోల బరువుండాలని సూచించారు. పట్టణంలోని సాయిజీడీఆర్ పాఠశాల ప్రాంగణంలో ఈ ఎంపికలు జరుగుతాయని తెలిపారు.కార్యక్రమంలో పీడీ ఎలియాస్‌రావు, పీఈటీలు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



హరీశ్

అంశం :మిషన్ కాకతీయ

ఇరిగేషన్ ఏఈ, కొండపాక

సాక్షి: మండలంలో ఎన్ని చెరువులు, కుంటలు ఉన్నాయి . ?

అధికారి: మండలంలో చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు మొత్తం కలిపి 148 ఉన్నాయి.

సాక్షి: మొదటి విడత మిషన్ కాకతీయలో ఎన్ని చెరువుల్లో పూడిక తీత పనులు జరిగాయి . ?

అధికారి: 72 చెరువుల్లో మరమ్మతు పనులు జరిగాయి

సాక్షి: వీటన్నింటికి ఎన్ని నిధులవుతాయని అంచనా వేశారు. అన్నింటికి బిల్లులు చెల్లించారా .?

అధికారి: సుమారు రూ. 2. 43 కోట్లు నిధులు కేటాయించాం. అన్ని చెరువుల పనులు పూర్తి అవ్వడంతో బిల్లులు చెల్లించాం .

సాక్షి: రెండో విడతలో ఎన్ని చెరువుల్లో పూడిక తీత పనులు జరిగాయి ?

అధికారి: 27 చెరువుల్లో 18 పూర్తి అయ్యాయి. మిగతావి వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయి.

సాక్షి: వీటికి ఎన్ని నిధులవుతాయని అంచనా వేశారు ?

అధికారి ః రూ. 95 లక్షలు ఖర్చవుతాయని అంచనా వేశాం. 85 శాతం చెరువుల్లో పూడిక తీత పనులు పూర్తి అయ్యాయి. దీంతో సుమారు 83 లక్షలు బిల్లులు కూడా చెల్లించాం .

సాక్షి: మూడో విడతలో ఎన్ని చెరువులను మిషన్ కాకతీయలో చేర్చారు ?

అధికారి: 5 చెరువులను చేర్చాం .

సాక్షి: పనుల నిర్వహనకు టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందా, ఎన్ని నిధులు ఖర్చులవుతాయని అంచనా వేశారు ?

అధికారి:ఇటివలే టెండర్ పక్రియ పూర్తి అయ్యింది. రూ. 70 లక్షలు ఖర్చవుతాయని అంచనా వేశాం.

సాక్షి: పూడిక తీత పనులు ప్రారంభమయ్యాయా ?

అధికారి:చెరువుల్లో నీరు ఉండడం వల్ల ఇంకా పనులు పూర్తి కాలేదు

సాక్షి: పూడిక తీత పనులతో ఎక్కువ నీరు నిల్వ ఉంటుందా ?

అధికారి: కురిసిన కొద్దిపాటి వర్షాలకు పూడిక తీత పనులతో తీసిన గోతులు నీటితో నిండాయి . దీంతో భూగర్భజలాలు పెరుగుతున్నాయి.

–కొండపాక



గుడికి దారిదే..!



అక్కన్నపేట మండలం రామవరం శివారులోని పోచమ్మ దేవాలయానికి వెళ్లే మట్టి రోడ్డు బురదమయం అయింది. ఇటీవల జరిగిన బోనాల పండగ సమయంలో మహిళలు ఈ దారి గుండా ఆలయానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు. పాలకులు, అధికారులు స్పందించి ఆలయానికి రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. –హుస్నాబాద్‌రూరల్

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9490977500

చెరువు నిండకపాయె

- వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా కురవని భారీ వర్షాలు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- 24 గంటల కరెంటు ఉన్నా.. మోటార్ల నుంచి రాని నీరు
- కరువు వస్తుందేమోనన్న ఆందోళనలో రైతాంగం



నీరు లేక వెలవెలబోతున్న అక్కన్నపేట చెరువు

హుస్నాబాద్: వర్షా కాలం ప్రారంభమై దాదాపు మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు భారీ వర్షాలు కురవక పోవడంతో చెరువులు, కుంటలు నీరులేక వెలవెలబోతున్నాయి. గతేడు వర్షాలు అధికంగా కురిసి చెరువులు, కుంటలు నిండటంతో రైతులు అధికంగా నీరు ఆధారిత పంటలు సాగు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో అనుకున్నంత స్థాయిలో వర్షాలు కురువకపోవడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లో 347 చెరువులు, కుంటలున్నాయి. వీటి కింద 19585 ఆయకట్టు ఉంది. ఇందులో దాదవు 29 పెద్ద చెరువులున్నప్పటికీ ఏ ఒక్క చెరువు నుంచి ఆయకట్టు భూములకు నీరందే పరిస్థితి లేదు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కింద 2 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం 500 ఎకరాలకే నీరందిస్తున్నారు.

కోహెడ మండలంలో..

మండలంలో సింగరాయ, శనిగరం ప్రాజెక్టులు ఉండగా, సింగరాయ ప్రాజెక్టుల్లో అంతంత మాత్రంగానే నీరు నిల్వ ఉంది. సింగరాయ ప్రాజెక్టు నిండితే 1500వేల ఎకరాలకు సాగు నీరందుతుంది. ప్రాజెక్టు పునర్నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల రూ.10 కోట్ల నిధులు మంజూరు చేసింది. శనిగరం ప్రాజెక్టులో నీరు ఉంది. ఈ ప్రాజెక్టు కింద దాదాపు 22 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు పునర్నిర్మాణం కోసం భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఇటీవల రూ.22 కోట్లు మంజూరు చేశారు.

మద్దూరు మండలంలో..

మద్దూరు మండలంలో చెరువులు, కుంటలు కలిపి దాదాపు 99 ఉన్నాయి. ఇందులో కమలాయపల్లి, గాగిల్లాపూర్, కూటిగల్, వల్లంపట్ల గ్రామాల్లో పెద్ద చెరువులు ఉన్నాయి. వీటి కింద దాదాపు 3200 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇంత వరకు భారీ వర్షాలు కురవక పోవడంతో చెరువుల్లోకి నీరు చేరలేదు. దీంతో ఈ ఖరీఫ్‌లో ప్రస్తుతం రైతులకు వ్యవసాయ బావులు, బోర్లే దిక్కుకానున్నాయి. 24 గంటల కరెంట్ సరఫరా అవుతున్నప్పటికీ భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంతో రైతులకు ఆశించిన మేర ప్రయోజనం కలగడం లేదు.

చెరువు నిండితేనే సాగు..



ఈ ఏడు ముసురుతో పడిన వానలే తప్పా ఇంతవరకు చెరువులు నిండేంత వర్షాలు కురవలేదు. వర్షాలు పడుతాయనే ఆశతో పంటలు వేస్తే చివరకు కరువు వచ్చేలా ఉంది. మా ప్రాంతంలో బోర్లు, వ్యవసాయ బావులు లేక అందరం చెరువులపైనే ఆధారపడుతాం. ఇంతవరకు చెరువులు నిండలేదు. ఈ యేడు సాగు కష్టమే. –కట్ల మల్లయ్య, రైతు, కూరెల్ల, కోహెడ

బావుల్లో నీళ్లు లేకపాయె..



ఈ యేడు వర్షాలు ఆశించిన స్థాయిలో పడక చెరువులు నిండక పాయె, బావుల్లో నీళ్లు లేకపాయె. చెరువు పూర్తిగా నిండితేనే రెండు పంటలు పండుతాయి. కరెంట్ మాత్రం 24 గంటలు ఇస్తున్నారు. ఏం లాభం. చెరువుల్లో నీళ్లు ఉంటేనే కరెంట్‌తో పని.ఎంతో ఆశతో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం. –కొమురయ్య, రైతు, అక్కన్నపేట

గోదావరి నీళ్లు వదలాలె..



ఈ సంవత్సరం ఇంతవరకు భారీ వర్షాలు కురవలేదు. దీంతో చెరువు కింద రైతులు ఇబ్బంది పడుతున్నారు. జనగామ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని చెరువులను గోదావరి నీటితో నింపి మద్దూరు మండలాన్ని విస్మరించడం దారుణం. చెరువులను గోదావరి నీటితో నింపి రైతుల కష్టాలు తీర్చాలి. –రాపాక పుష్ప, లద్నూర్, మద్దూరు

న్యూస్ బాక్స్

మిషన్ భగీరథ పనులతో ప్రజకు ఇబ్బందులు

డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి

హుస్నాబాద్: పట్టణంలోని ప్రధాన రహదారుల్లో చేపట్టిన మిషన్‌భగీరథ పనుల తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కరీంనగర్ డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..పలు రహదారుల పక్కన పైపుల ఏర్పాటుకు పెద్ద పెద్ద కందకాలు తీసిన కాంట్రాక్టర్లు వాటిని పూడ్చకపోవడంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. పూడ్చిన మట్టిని రోడ్డుకు సమాంతరంగా రోలింగ్ చేయకుండా వదిలిపెడుతున్నారన్నారు. కాంట్రాక్టర్ నాణ్యత లేకుండా పనులు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు.

జిల్లా క్రీడా పోటీలకు మీర్జాపూర్ విద్యార్థులు



హుస్నాబాద్‌రూరల్: మండలంలోని మీర్జాపూర్ గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కబడ్డీ క్రీడా పోటీల్లో చక్కటి ప్రతిభను చాటి జిల్లా క్రీడా పోటీలకు ఎంపిక య్యారు. మంగళవారం హుస్నాబాద్ మండల కేంద్రంలో జరిగిన పాఠశాల క్రీడా పోటీల్లో పాల్గొన్న మీర్జాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అండర్–17 విభాగంలో భూక్య రజిని,ధరావత్ సరిత,భూక్య రాజేశ్వరి, మాలోతు లావణ్య, అండర్–14 విభాగంలో భూక్య అనిత, లావుడ్య స్వప్న ప్రతిభకు పదును పెట్టి పోటీల్లో విజేతలుగా నిచారు. క్రీడాకారులను ఎంపీపీ భూక్య మంగ, సర్పంచ్ వంగ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, శ్రీనివాస్, మల్లారెడ్డి, జయమాల అభినందించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

గండి పనుల పరిశీలన



కట్ట పనులను పరిశీలిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని ఉమ్మాపూర్ గుట్టల మధ్యన జరుగుతున్న మహాసముద్రం గండి పనులను మంగళవారం కరీంనగర్ జెడ్పీ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గండి పనుల్లో భాగంగా 17 మీటర్ల ఎత్తు కట్ట పనులు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 7 మీటర్ల ఎత్తు కట్ట నిర్మాణం జరిగిందన్నారు. పనులు వేగం చేయాలని అధికారులకు రాజిరెడ్డి సూచించారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే మహాసముద్రంలో రబీ పంటలకు కావల్సిన సాగు నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. వీరి వెంట ఇరిగేషన్ డీఈ విద్యాసాగర్, ఏఈ శ్రీధర్, మండల టీఆర్ఎస్ నాయకులు ఎడబోయిన తిరుపతిరెడ్డి, కంది రాంరెడ్డి, అధికారులు, తదితరులు ఉన్నారు.

లోకల్ వాయిస్


కనీస సౌకర్యాలు కల్పించాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట మండల కేంద్రంలోని బస్ స్టేషన్‌లో కనీస సౌకర్యాలు కల్పించాలి. సౌకర్యాలు లేక



ప్రయాణికులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడం లేదు. మంచినీటి సౌకర్యం కల్పించి, మరుగుదొడ్లను నిర్మించాలి. వర్షం పడితే ప్రాంగణం అంతా బురదమయం అవుతోంది. అధికారులు స్పందించాలి. –జీల వాసు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు

వెండితెర



వెంకటేశ్వర థియేటర్:
గౌతమ్‌నంద
వెంకటేశ్వర కళామందిర్:
మాయామాల్
(భీమదేవరపల్లి)
అన్నపూర్ణ టాకీస్:
నక్షత్రం
(ముల్కనూర్)



ఎంఆర్ వాక్సినేషన్

మండలంలోని గాగిల్లాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇన్‌చార్జి హెచ్‌ఎం స్వర్ణకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మేక శ్రీలత సంతోశ్, సూపర్‌వైజర్ రాజయ్య, ఎన్‌ఎంలు నిర్మల, జ్యోతి, ఉపాధ్యాయులు కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. -మద్దూరు(హుస్నాబాద్)

మౌలిక వసతులు కల్పించాలని అడిగితే కేసులా?

మద్దూరు(హుస్నాబాద్): గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరిన వారిపై కేసులు పెట్టి వేధించడం టీఆర్ఎస్ నాయకులకు సరికాదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బోడికే ఎల్లస్వామి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో విసుగు చెందిన ఆ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నారన్నారు. అలాంటి వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని టీఆర్ఎస్ నేతలను డిమాండ్ చేశారు.ఆయన వెంట తిరుపతి రెడ్డి, పాకల కిరణ్ కుమార్, సాగర్, అంజిరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మద్దూరు(హుస్నాబాద్): రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు బర్మ రాజమల్లయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల కంటే అధికంగా అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందన్నారు. జనగామ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాడన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అందె భూపతి, మేక శ్రీలతసంతోష్, గూళ్ళ ఆనందం, గుండె వెంకటమ్మ పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగ జరుపుకోండి



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌జీ

హుస్నాబాద్: గణేశ్ నవరాత్రులను ఎవరికీ ఇబ్బంది కలగకుండా మంచి వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ శ్రీనివాస్‌జీ ఉత్సవ కమిటీలకు సూచించారు. గణేశ్ నవరాత్రుల సందర్భంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో హుస్నాబాద్, అక్కన్నపేట మండల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పెద్ద విగ్రహాల వద్ద సీసీ కెమరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. వినాయక మండపాల వద్ద మత్తుపానీయాలు సేవించవద్దని హెచ్చరించారు. నిమజ్జనానికి రెండు రోజుల ముందే మద్యం దుకానాలను మూసివేయిస్తామన్నారు. మండలపాలకు విద్యుత్ అధికారుల అనుమతితో కనెక్షన్ పొందాలన్నారు. మండలపాల వద్ద భక్తి పాటలు వేరే మతం, గ్రూపులను రెచ్చగొట్టే విధంగా ఉండకూడదన్నారు. మండపాల వద్ద జూదం, ఇతర ఏ విధమైన చట్ట వ్యతిరేక ఆటలు ఆడవద్దన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సైతం పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఎవరైనా డీజే ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజులు పోలీస్‌లకు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నిర్వాహకులు సహకరించి పండుగను మంచి వాతావరణంలో జరుపుకోవాలని సీఐ శ్రీనివాస్‌జీ కోరారు. సమావేశంలో నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భూక్య మంగ, ఎస్ఐ సంజయ్, నగర పంచాయతీ వైస్ చైర్మన్ బొలిశెట్టి సుధాకర్, మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ రాంగోపాలరావు, కౌన్సిలర్లు రమేష్‌రెడ్డి, ఇంద్రాల సారయ్య, దండి లక్ష్మి, అన్వర్‌పాష, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుంట మల్లయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): గణపతి ఉత్సవాలకు మండలపాల వద్ద డీజెలకు అనుమతులు లేవని ఏవరైనా డిజెలు పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్‌జీ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేశ్ నవరాత్రుల ఏర్పాట్లపై ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..మండలపాల్లో మద్యం సేవించవద్దన్నారు. నూతనంగా ఏర్పాటైన మండల కేంద్రంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ప్రతీ సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ బానోతు పాపయ్యానాయక్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లింగాల సాయిన్న, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాక్య నారాయణ, సర్పంచ్ బడుగు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు ఎమ్మెల్యే రాక

హుస్నాబాద్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించే కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ హాజరుకానున్నారు. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు అందించనున్నారు.

నేడు నైబర్ యూత్ పార్లమెంట్

కోహెడ(హుస్నాబాద్): నెహ్రూ యువ కేంద్రం సిద్దిపేట ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో బ్లాక్ స్థాయి నైబర్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్రం ప్రతినిధి వలుస సుభాష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి యువజన సంఘాల నేతలు, మహిళా మండలి, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


హెచ్‌ఎంపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఓ విద్యార్థినిని అకారణంగా కొట్టిన హెచ్‌ఎం రవీందర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మాజీ వైస్ ఎంపీపీ గడిపె మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అలాగే ప్రభుత్వం పంపిణీ చేసే దుస్తులను కాదని, తనకు నచ్చిన దుస్తులను సెలక్షన్ చేసి కొనుగోలు చేయించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యక్తిగత నిర్ణయాలతో ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్న హెచ్‌ఎంపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు మల్లేష్ తెలిపారు.

ఇంటర్వ్యూ



తూల రాంచందర్
అంశం : రేషన్ దుకాణాలు
తహసీల్దార్, అక్కన్నపేట



ప్రశ్న: మండల వ్యాప్తం ఎన్ని రేషన్ షాపులు ఉన్నాయి?
జవాబు: మండల వ్యాప్తంగా 24 రేషన్ షాపులు ఉన్నాయి.
ప్రశ్న: రేషన్ కార్డులు?
జవాబు: 19 గ్రామపంచాయితీల్లో 12, 412 రేషన్ కార్డులు ఉన్నాయి.
ప్రశ్న: రేషన్ దుఖానాల ద్వారా ఎన్ని సరుకులను పంపిణీ చేస్తున్నారు?
జవాబు: ప్రస్తుతం బియ్యం, కిరోసిన్‌ను పంపిణీ చేస్తున్నాం.
ప్రశ్న: భూ రికార్డుల ప్రక్షాళన కోసం సర్వే పనులు ఎంత వరకు వచ్చాయి?
జవాబు: సర్వేలే కాకుండా అన్నీ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాం. వన్‌బీలో తప్పులు ఉంటే సరి చేస్తున్నాం.
ప్రశ్న: ఈ పాస్ సరిగా పని చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి?
జవాబు: సిగ్నల్ రాని షాపులకు సంబందిత ఇంజనీర్‌లను పంపి సమస్యలను పరిష్కారిస్తున్నాం. సరుకులు అందిరికీ అందిస్తాం.
ప్రశ్న: మండలంలో ఎన్ని గ్రామాలకు ఈ పాస్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నారు?
జవాబు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ పాస్ ద్వారానే సరుకులు పంపిణీ చేస్తున్నాం.

–అక్కన్నపేట (హుస్నాబాద్)

మండల స్థాయి క్రీడా పోటీలు

హుస్నాబాద్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో 12 మంది విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ క్రీడాకారులు త్వరలో జరుగబోయే జోనల్ స్థాయి క్రీడాపోటీల్లో ఆడేందుకు అర్హులని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.



అక్కన్నపేట: వాలీబాల్ ఆడుతున్న ఎంపీపీ

కోహెడ(హుస్నాబాద్): గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ ఉప్పుల స్వామి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో అండర్ 14-17 మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచి విద్యతో పాటు క్రీడల పై మక్కువ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పొన్నాల లక్ష్మణ్, సర్పంచ్ దొమ్మాట జగన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తిప్పారపు నాగరాజు, ఎంపీడీఓ చెట్టి శ్రీనివాస్, తహసీల్దార్ నరేందర్, ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, సారయ్య పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): విద్యార్థులు చదవుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని హుస్నాబాద్ ఎంపీపీ భూక్య మంగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడ పోటీలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తుల రాంచందర్, సర్పంచ్ జాగిరి వసంత, హెచ్‌ఎం మాలోతు గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నోముల చంద్రారెడ్డి, ఎల్లయ్య, రత్నం, శ్రీనివాస్, పీఈటీ జంగపల్లి వెంకటనర్సయ్య, నాయకులు జాగిరి సత్యనారాయణ పాల్గొన్నారు.